# ఈరోజు

సంపుటి 3 సంచిక 219 | హైదరాబాద్, సెప్టెంబరు 17 ఆదివారం 2023 | 4 పేజీలు | వెల : 2.00


## ప్రజలకు భయపడే సభ రద్దు

**విపక్ష కూటమిపై బీజేపీ**

**భోపాల్:** మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి తన తొలి బహిరంగ సభను రద్దు చేసుకుంది. దీనిపై సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ విమర్శలు గుప్పించారు. సనాతన ధర్మంపై కూటమిలోని పార్టీలు చేసిన వ్యాఖ్యలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. వారి మధ్యకు వెళ్లేందుకు భయపడే ఇండియా వెనకడుగు వేసిందని ఆయన అన్నారు. సనాతన ధర్మానికి జరిగిన అవమానాన్ని మధ్యప్రదేశ్ ప్రజలు ఎప్పటికీ క్షమించరు అని ఆయన వ్యాఖ్యలు చేశారు.




# అపూర్వ జలదృశ్యం..

## పాలమూరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇది: కేసీఆర్



**పాలమూరు:** రాష్ట్ర ఇంజినీరింగ్ చరిత్రలోనే మరో అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దశాబ్దాలుగా సాగునీటి కోసం కలలుగంటున్న పాలమూరు ఉమ్మడి జిల్లా ప్రజల చిరకాల వాంఛను ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. సీఎం కేసీఆర్ నార్లాపూర్ పంప్‌హౌస్ వద్ద 145 మెగావాట్ల సామర్థ్యమున్న మోటర్లను ఆన్ చేసి, జలాల ఎత్తిపోతలను ప్రారంభించారు. అనంతరం అంజనగిరి రిజర్వాయర్‌లోకి చేరిన కృష్ణమ్మ జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలహారతి పట్టారు.

(మిగతా 2లో..)

## తెలంగాణలో...

# ఎన్నికల జాతర..

## పొలిటికల్ మైలేజ్ కోసం పార్టీల పోటాపోటీ..!



హైదరాబాద్ : తెలంగాణలో ఎన్నికల జాతర మొదలైంది. పథకాలు ప్రాజెక్టులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పీడు పెంచితే.. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు హైదరాబాద్ కేంద్రంగా వివిధ కార్యక్రమాలతో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. సెప్టెంబర్ 17 లక్ష్యంగా అన్ని పార్టీలు తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెంచుతున్నాయి. రాష్ట్రానికి ఢిల్లీ నేతల రాకతో విమర్శలు, ప్రతి విమర్శలు, పోస్టర్ల యుద్ధంతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. చారిత్రక దినోత్సవం సందర్భంగా పార్టీలు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యాయి. తెలంగాణ విమోచన దినోత్సవం, విలీన దినోత్సవాల పేరుతో ప్రజలకు దగ్గరయ్యేందుకు పోటీ పడుతున్నాయి. భాగ్యనగరంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగుతుండగా.. హైదరాబాద్‌లోనే బీజేపీ అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్‌షా కూడా పర్యటిస్తున్నారు. అటు పాలమూరు ప్రాజెక్టు సంబరాల్లో కేసీఆర్ సహా బీఆర్ఎస్ యావత్ నాయకత్వం మునిగిపోయింది. ఎవరి కార్యక్రమాలు వారివే అయినా అందరి లక్ష్యం అసెంబ్లీ ఎన్నికలే అన్నది బహిరంగ రహస్యం. సెప్టెంబర్ 17న చారిత్రక దినాన్ని పొలిటికల్ మైలేజీ కోసం అన్ని పార్టీలు పోటీపడుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా స్పీడు పెంచిన పార్టీలు జనాల దృష్టి ఆకర్షించేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. తెలంగాణ కేంద్రంగా ఓట్ల వేటలో పడ్డారు ఆయా పార్టీల అగ్రనేతలు. కర్నాటక విజయాన్ని తెలంగాణలోనూ కొనసాగించాలని కాంగ్రెస్ పెద్దలు పట్టుదలగా ఉన్నారు. అదే లక్ష్యంగా అన్నట్లు.. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలను కూడా హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు AICC అంతా హైదరాబాద్‌కు కదిలివస్తోంది. మొత్తం రెండు రోజులు నగరంలోనే మకాంవేసి తెలంగాణ కేడర్‌లో జోష్ నింపనున్నారు. తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రత్యేకత కలిగిన సెప్టెంబర్17న భారీ సభతో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎన్నికల శంఖారావం మోగించబోతున్నారు. తుక్కుగూడలో జరిగే బహిరంగ సభలో ఎన్నికలు వరాలు ప్రకటించబోతున్నారు సోనియాగాంధీ. ఇదే సమయంలో ఇతర పార్టీలకు చెందిన కొందరు కీలక నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థంపుచ్చుకోనున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరారు.

## భావ ప్రకటనా స్వేచ్ఛతో..

# విద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదు

## మద్రాస్ హైకోర్టు




చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి తనయుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై మద్రాస్ హైకోర్టు స్పందించింది. భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కే.. కానీ ఆ హక్కుతో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదని మద్రాస్ హైకోర్టు తెలిపింది. ఇటీవల స్థానిక ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన 'సనాతన ధర్మం నిర్మూలన' సదస్సుకు తమిళనాడు క్రీడా మంత్రి ఉదనిధి స్టాలిన్ హాజరై ప్రసంగించారు. సనాతన ధర్మం మహిళా సాధికారతకు వ్యతిరేకమని, కులాల వారీగా విభజిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. అసలు ఈ డిబెట్ కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ.. ఎలాంగోవన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్ శేషసాయి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మం అనేది శాశ్వత కర్తవ్యాల సమాహారం. (మిగతా 2లో..)

## ఐదు రాష్ట్రాల ఎన్నికలపై...

# కాంగ్రెస్ ఫోకస్..

## హాజరైన ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక




హైదరాబాద్ : తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే ఏడాది జరగనున్న సాధారణ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణా హొటల్‌లో ఈ సమావేశం జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొత్తగా ఏర్పాటు చేసిన (మిగతా 2లో..)

## హైదరాబాద్ అభివృద్ధికి బహుముఖ వ్యూహంతో పని చేస్తున్నాం: మంత్రి కేటీఆర్

హైదరాబాద్ : టీ హబ్‌లో మహారాష్ట్ర క్రెడాయి ప్రతినిధుల బృందంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. హైదరాబాద్ ప్రగతిపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గత పదేండ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఉన్న విద్యుత్, తాగునీటి వంటి సంక్షోభాలను విజయవంతంగా అధిగమించామని తెలిపారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి బహుముఖ వ్యూహంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు ఆకర్షించేలా మౌలిక వసతుల కల్పన చేపట్టాం. ఇవాళ అనేక ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నాయి. (మిగతా 2లో..)



## కెనడా- భారత్ వాణిజ్య చర్చలకు బ్రేక్



న్యూఢిల్లీ : కెనడా- భారత్‌ల మధ్య రాజకీయ విబేధాల కారణంగా వాణిజ్య చర్చలకు బ్రేక్ పడింది. ఈ ఏడాది ప్రారంభంలో ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే ఇరు దేశాల మధ్య ఖలిస్తాన్ వేర్పాటువాదంతో తలెత్తిన సమస్యల వల్ల ఇరుదేశాలు వాణిజ్య ఒప్పందానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఇటీవల ఢిల్లీలో జరిగిన జి -20 సమావేశాల్లో కూడా ప్రధాని మోడీ కెనడా ప్రభుత్వాన్ని విమర్శించారు. ఖలిస్తాన్ మద్దతదారులు భారత దైత్యకార్యాలయాలపైనా, ప్రార్థనామందిరాలపైనా దాడి చేయడం, భారతీయుల్ని బెదిరించడం వంటి చర్యలు హింసను ప్రేరేపిస్తుందని.. ఈ చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మోడీ స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారిపై చర్యలు తీసుకోవాలని కెనడా ప్రభుత్వాన్ని ఇటీవల కేంద్రం కోరింది. అయితే ఖలిస్తాన్ మద్దతుదారుల దాడులపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. హింస నిరోధించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఇటీవల మీడియాతో అన్నారు. అయితే శాంతియుత నిరసన స్వేచ్ఛను కెనడా ఎల్లప్పుడూ కాపాడుతుందని ట్రూడో మీడియాకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అక్టోబర్‌లో జరగాల్సిన వాణిజ్య మిషన్‌ను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు కెనడా వాణిజ్య మంత్రి మేరీ ఎన్జీ నిర్ణయించారు. ఈ విషయాన్ని వాణిజ్య శాఖ అధికార ప్రతినిధి ప్రకటించారు. అయితే వాయిదా వేయడానికి గల కారణాలను మాత్రం కెనడా వెల్లడించలేదు.

# అపూర్వ జలదృశ్యం..

(మొదటి పేజీ తరువాయి)

పాలమూరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇది : సీఎం కేసీఆర్

మహబూబ్‌నగర్, రంగారెడ్డి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇవాళ అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఒకప్పుడు పాలమూరు బిడ్డ హైదరాబాద్‌లో అడ్డా కూలీ. కానీ ఇవాళ పాలమూరుకు పొరుగు రాష్ట్రాల నుంచి కూలీలు వస్తున్నారు. స్థానికులు ఇక్కడే తమ పొలాలు పని చేసుకుంటున్నారు. పాలమూరు బిడ్డల మారిన ముఖచిత్రం ఇది అని కేసీఆర్ తెలిపారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించిన అనంతరం కొల్లాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో పర్యటించినప్పుడు.. మీకు మాటిచ్చాను. రాష్ట్రం వస్తేనే సకల దరిద్రలు మాయవవుతాయి అని తెలిపాను. మన హక్కులు, నీళ్లు వస్తాయని చెప్పాను. కష్టపడి కొట్లాడి తెలంగాణ సాధించుకున్నాం. పాలమూరు ఎంపీగానే తెలంగాణ సాధించాను. ఇది ఒక చరిత్ర. ఈ జిల్లా కిర్తికిరీటంలో శాశ్వతంగా ఉంటుంది. మొత్తం తెలంగాణలో అంచనాలు వేసుకుని, మనకు రావాల్సిన వాటాలు లెక్కలు కట్టుకుని మూడు పెద్ద ప్రాజెక్టులు చేపట్టాం. కాళేశ్వరం, సీతారామ, పాలమూరు ఎత్తిపోతల.. ఈమూడు పూర్తయితే తెలంగాణ వజ్రం తునకలా తయారై దేశానికే అన్నం పెడుతాం. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాళేశ్వరం పూర్తి చేసుకున్నాం. సీతారామ పనులు చకచక జరుగుతున్నాయి. పాలమూరు ఎత్తిపోతల కూడా మూడు నాలుగేండ్ల కిందనే పూర్తయితుండే. కానీ మహబూబ్‌నగర్‌లో ఉండే గత్తర బిత్తర నాయకులు అడ్డుకున్నారు. ఇక్కడ ఉండే దద్మమ్మ రాజకీయ నాయకులు శత్రువులుగా మారి ప్రాజెక్టు పనులను అడ్డుకున్నారు.

**2001లో గులాబీ జెండా ఎగిరిన తర్వాతే జూరాల పనులు..**

1975లో బచావత్ తీర్పు ఇచ్చే టైంలో మహబూబ్‌నగర్ నీళ్లు ఏవని నాటి పాలమూరు పాలకులు అడగలేదని కేసీఆర్ గుర్తు చేశారు. ఆంధ్రాతో తెలంగాణను కలపకుండా ఉంటే.. ఈ ప్రాంతం బాగుపడేది అని బచావత్ జడ్జిలే అన్నారు. 17 టీఎంసీలతో జూరాల మంజూరు చేస్తున్నామని బచావత్ జడ్జిలే చెప్పారు. సాంకేతిక కారణాలు చెప్పి మేం చూసించిన చోటే కట్టాలని నిబంధన పెట్టారు. 1981 దాకా జూరాలలో ఆంధ్రా పాలకులు తట్టెడు మట్టి తీయలేదు. తెలంగాణ వ్యక్తి అంజయ్య సీఎం అయ్యాక శంకుస్థాపన చేశారు. 2001 గులాబీ జెండా ఎగిరిన తర్వాత.. మీటింగ్ పెట్టిన తర్వాత గర్జించిన తర్వాత చంద్రబాబును ప్రశ్నిస్తే.. సమగ్రాభివృద్ధి ఏంటని ప్రశ్నిస్తే.. జూరాల కాల్వ పనులు చేయించారని కేసీఆర్ గుర్తు చేశారు.

## కాంగ్రెస్ ఫోకస్..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తొలి సమావేశం ఇది. రెండు రోజుల పాటు ఈ సమావేశం జరగనుంది. ఈ మధ్య కాలంలో ఢిల్లీ వెలుపల సమావేశం జరగడం ఇదే మొదటిసారి. ఈ సమావేశంలో పాల్గొనేందుకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహ కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక, హైదరాబాద్ వచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు నేతలకు ఘన స్వాగతం పలికాయి. ఈ ఉన్నతస్థాయి సమావేశం పార్టీకి, తెలంగాణ రాజకీయాలకు ఒక మార్పుగా నిలుస్తుందని కాంగ్రెస్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పునర్వ్యవస్థీకరించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో 39 మంది సభ్యులు, 32 మంది శాశ్వత ఆహ్వానితులు, 13 మంది ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు. రెండు రోజుల సిడబ్ల్యూసి సమావేశాల్లో నేడు విస్తృతస్థాయి భేటీ జరగనుంది. ఇవాళ్టి సమావేశంలో సిడబ్ల్యూసి సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ పాలిత నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. రేపటి భేటీలో పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నాయకులు, ఇతర సీనియర్ నేతలు పాల్గొంటారు. ఈ సమావేశంలో అధిక శాతం సంస్థాగత విషయాలే చర్చిస్తామని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. ఆ తర్వాత పొత్తులపై చర్చలు ఉంటాయని వెల్లడించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలందరి అభిప్రాయాలు తెలుసుకుంటామని తెలిపారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించి ఒక నిర్ణయానికి వస్తామని వెల్లడించారు. సిడబ్ల్యూసి సమావేశాల ప్రారంభం సందర్భంగా తాజ్‌కృష్ణా హెూటల్ ప్రాంగణంలో కాంగ్రెస్ నేతలు జాతీయ జెండా ఎగరేశారు. ఈ కార్యక్రమంలో ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక సహ సిడబ్ల్యూసి సభ్యులందరూ పాల్గొన్నారు.

## విద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదు

(మొదటి పేజీ తరువాయి)

మన దేశం, పరిపాలకులు, రాజు, ప్రజలు, తల్లిదండ్రులు, గురువుల పట్ల మన బాధ్యతను గుర్తుచేసే శాశ్వత ధర్మాల సమాహారం. సనాతన ధర్మం పేదల పట్ల దయ చూపించమని చెబుతుంది. సనాతన ధర్మం కుల వ్యవస్థను ప్రోత్సహించి అంటరానితనాన్ని ప్రేరేపిస్తుందన్న అసత్య ప్రచారాన్ని న్యాయమూర్తి ఖండించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం ప్రాథమిక హక్కుల్లో భాగంగా అంటరానితనం రద్దు చేయబడిందని హైకోర్టు పేర్కొంది. అలాగే ఆర్టికల్ 51(ఎ) ప్రకారం రాజ్యాంగానికి కట్టుబడిడి ఉండడం, ఆదర్శాలను గౌరవించడం అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక విధి అని కోర్టు పేర్కొంది.

కాగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు అని కోర్టు పేర్కొంది. అలాగే పౌరులందరూ ఏదైనా తమకు నచ్చిన మతాన్ని ఆచరించే ప్రాథమిక హక్కు ఉందని ఆర్టికల్ 25 తెలుపుతుందని కోర్టు పేర్కొంది. ప్రతి మతం విశ్వాసం అనే పునాది మీద నిర్మితమైందని, మతానికి సంబంధించిన విషయాల్లో వాక్ స్వేచ్ఛను ఉపయోగించినప్పుడు ఎవరూ గాయపడకుండా చూసుకోవడం అవసరం అని కోర్టు పేర్కొంది. ఇప్పటికే దీనిపై సర్క్యులర్‌ని కాలేజీ పసంహరించుకున్నందున ఈ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

# సాయం కావాలనే ఎవరొచ్చి అడిగినా కాదనకుండా ఆదుకునే నాయకుడు నామా: బాణాల వెంకటేశ్వర్లు





వైరా డివిజన్ సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి, పరిష్కరించే సత్తా ఉన్న గొప్ప మానవతావాది నామ నాగేశ్వరరావు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 62 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.24.82 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సాయం కావాలని ఎవరొచ్చి అడిగినా కదనకుండా ఆదుకునే నాయకుడు నామ అని కొనియాడారు. గతంలో నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా సొంత ట్యాంకర్ల ద్వారా గ్రామాల్లో ఇంటింటికి మంచినీటిని సరఫరా చేయడమే కాకుండా కరోనా సమయంలో పెద్ద ఎత్తున మాస్కులు, శానిటైజర్లు అందించి, గ్రామాల్లో భారీగా అన్నదాన కార్యక్రమాలు చేసిన గొప్ప ప్రజా నాయకుడు నామ అని అన్నారు. నిత్యం పేదలకు వెన్నుదన్నుగా ఉంటూ వారి సంక్షేమానికి రేయింబవళ్లు శ్రమిస్తూ ప్రజా వాణిని పార్లమెంట్‌లో వినిపిస్తూ తన గళం ద్వారా సమస్యలు పరిష్కరిస్తూ జిల్లా అభివృద్ధిలో క్రియాశీలక భూమిక పోషిస్తున్న నామకు రానున్న ఎన్నికల్లో చేదోడు వాదోడుగా నిలిచి, మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ప్రతి నెలా ఎంపీ నామ నాగేశ్వరరావు ద్వారా కోట్లాది రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం చరిత్ర అన్నారు. గతంలో ఏ ఎంపీ చేయని విధంగా నామ నాగేశ్వరరావు పేదల పక్షాన నిలబడి, ఆదుకుంటున్నారని అన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ అంటే ఏమిటో కూడా ప్రజలకు తెలిసేది కాదని, కొద్దోగొప్పో పలుకుబడి ఉన్న వారికే అరకొరగా సాయం అందేదని, కానీ నేడు కేసీఆర్ ముఖ్యమంత్రి అయినా తర్వాత ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా ఈ పథకం కింద సాయం అందుతుందన్నారు.

దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, తెలంగాణాను నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చి దిద్దిన కేసీఆర్‌ను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి, మద్దతుగా నిలవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీడీకే రత్నం, పార్టీ సీనియర్ నాయకులు మీగడ శ్రీనివాసరావు, వైరా, కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, చిరంజీవి, పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లాల్ మహ్మద్, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డపనేని రామారావు, గోపవరం సొసైటీ అధ్యక్షులు చెరుకుమల్లి రవి, ఎదునూరి శ్రీను, సర్పంచుల సంఘం మండల నాయకులు చల్లా మోహన్‌రావు, పార్టీ కొణిజర్ల మండల నాయకులు దేరంగుల బ్రహ్మం, సింగరేణి, తిరుమలాయపాలెం మండల నాయకులు బత్తుల శ్రీనివాసరావు, జానీబాబు, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, చాపలమడుగు బెన్నీ, ఈసం మురారి ( వైరా ), మధిర ,వైరా నియోజకవర్గాల సోషల్ మీడియా ఇన్చార్జీలు తాళ్లూరి హరీశ్, సింగవరపు నరేశ్, వివిధ మండలాల నుంచి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధికి బహుముఖ వ్యూహంతో పని చేస్తున్నాం: మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ ఉద్యోగాల కల్పనలో బెంగళూరును అధిగమించాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఐటీ ఎగుమతులతో పాటు వరి ధాన్యం ఉత్పత్తిలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉందని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం మౌలిక వసతులతో పాటు పరిపాలనా సంస్కరణలపై ప్రధానంగా దృష్టి సారించింది. టీఎస్ ఐపాస్, భవన నిర్మాణాల అనుమతుల కోసం టీఎస్ బీపాస్‌ను ప్రవేశపెట్టాం. తెలంగాణ విధానాలను అనేక రాష్ట్రాల ప్రతినిధులు వచ్చి అధ్యయనం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అనేక మంది ప్రముఖులు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. ముంబై తర్వాత ఎత్తైన భవనాలు కలిగిన నగరంగా హైదరాబాద్ స్థానం సంపాదించుకుందని కేటీఆర్ తెలిపారు.

**బుల్లెట్ ట్రైన్ కన్నా వేగంగా తెలంగాణ అభివృద్ధి**

తెలంగాణ బుల్లెట్ ట్రైన్ కన్నా వేగంగా అభివృద్ధి చెందుతుందని మహారాష్ట్ర ప్రతినిధుల బృందం పేర్కొంది. గత పదేండ్లలో హైదరాబాద్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. పరిపాలకులకు సరైన విజన్ ఉంటే అభివృద్ధి చెందుతుందనడానికి తెలంగాణ ఉదాహరణ అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కృషితో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుందని మహారాష్ట్ర ప్రతినిధులు పునరుద్ఘాటించారు.

చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలి.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం అప్రజాస్వామీకం.టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మండపూడి శ్రీనివాస్ రావు



వైరా డివిజన్ సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడం అప్రజాస్వామీకమని చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటి దన్నారు. నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అవినీతి లేని పరిపాలన చేసి ప్రజల మన్ననలు పొందారని, తన రాజకీయ జీవితంలో ఏనాడు ఎలాంటి తప్పు చేయని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును కక్ష సాధింపు ధోరణితో అక్రమ పద్ధతిలో నేరాలు మోపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే విధంగా అక్రమంగా అరెస్టు చేసి బెయిల్ రాకుండా చేయడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పనిచేసి, నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే చంద్రబాబుపై వైసీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తీవ్రమైన ఆర్థిక నేరాలు చేసి జైలుకు పోయి బెయిల్ పై వచ్చిన ముఖ్యమంత్రి జగన్ నిజాయితీపరులందరిని దోషులుగా చూపి జైల్లో పెట్టించడం సీఎం జగన్ మొండి వైఖరికి నిదర్శనం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన సీఎం జగన్ తెలుగుదేశం పార్టీ నేతలపై ఆరోపణలు చేసి జైలలో పెట్టించడానికి సమయం అంతా వృధా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జగన్ తన పద్ధతి మార్చుకోకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలే ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ డౌన్ డౌన్ అంటూ నిరసనలో నినాదాలు చేశారు. గంటకు పైగా చేసిన ఈ రాస్తారోకో సందర్భంగా రెండు వైపులా ట్రాఫిక్ భారీగా స్తంభించిపోయింది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పోలూరి రామారావు,వేములూరి కోటాచారి,కాసాని లక్ష్మీనారాయణ,ఎండి యాకూబ్,ధూళిపాళ్ల భాస్కరరావు,బోడ మంకీలాల్,అలెం వెంకటేశ్వర్లు, గంగరబోయిన శ్రీనివాసరావు,బొగ్గారపు ముఖర్జీ,మల్లెంపాటి శ్రీనివాసరావు,వడ్డే అనంతయ్య,గుజ్జర్లపూడి రాకేష్,చెరుకూరి రామారావు,సాయిని సైదయ్య,దుద్దుకూరు వెంకటేశ్వర్లు,కొత్త తిరుపతయ్య,ఆవుల అంజయ్య,ముప్పారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకలు

నేడు వికారాబాద్ లో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. ఉదయం 9.00 గంటలకు తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకల సందర్భంగా వికారాబాద్ లోని సమీకృత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్

**వార్డు నెంబర్ గౌసుద్దీన్, జడ్పిటిసి జగన్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేత**



వైరా డివిజన్ సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: ఇటీవల అనారోగ్యం మృతి చెందిన కారేపల్లి గ్రామం భరత్ నగర్ కాలనీ చెందిన మంద సుధాకర్ కుటుంబానికి వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్,5000 ఆర్థిక సాయం చేశారు. పేద కుటుంబం ఆదుకోవడం మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో మంద సుధాకర్ కుటుంబానికి వార్డు నెంబర్ గౌసుద్దీన్, జడ్పిటిసి జగన్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కాలనీవాసులు మాట్లాడుతూ ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే మదన్లాలకు కృతజ్ఞతలు తెలుపుతూ పేద కుటుంబానికి అండగా నిలిచారని వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జెడ్పిటిసి జగన్ నాయక్ , షేక్ గౌసుద్దీన్ ,చెవుల చందు, సిహెచ్ వెంకటేశ్వర్లు, వార్డు నెంబర్లు గంగరబోయిన సత్యం, తోగర్ రమేష్, బొందల నాగమణి, అజ్మీర్ నరేష్, కొడదల కృష్ణ,ఫరయ్య ,సోమందల నాగరాజు, అబ్దుల్లా ,సద్దాం ,మణికొండ నాగేశ్వరావు ఉపసర్పంచ్, సోమందల రాములు ,సోమందల వెంకటేశ్వర్లు, చెవుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు దేశానికి మార్గదర్శకం. ఎమ్మెల్యే రాములు నాయక్

**కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపణి చేసిన ఎమ్మెల్యే రాములు నాయక్.**



వైరా డివిజన్ సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: పేదింట్లో పెళ్లి అంటే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఎంతో భారమని ఆ భారాన్ని కేసీఆర్ తన భుజంపై వేసుకున్నారని వైరాఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. ఏన్కూర్ రైతు వేదిక నందు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకు ముందు మండలంలోని వందలది మంది కార్యకర్తలు అభిమానులు ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు . ఈసందర్భంగా తహసీల్దార్ ఆధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి మార్గదర్శకంగా మారాయన్నారు. కేసీఆర్ ను మూడోసారి సీఎం చేసేందుకు మనమందరం సైనికుల్లా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల జీవనంలో మార్పుకు తప్పిస్తున్న నేత కేసీఆర్ అని కొనియాడారు. కమ్యూనిస్టుల కూడు, గూడు, గుడ్డ ప్రణాళికను కేసీఆర్ అమలు చేసి చూపుతున్నారన్నారు. తెలంగాణ ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలంటే కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ఏన్కూర్ మండలంలో 38 మంది లబ్ధిదారులకు రూ.32,03,712 విలువైన చెక్కులను 7మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 2,13,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మండల సమావేశం: ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి

తిరుపతి జిల్లా సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: చిల్లకూరు ఎంపీడీఓ కార్యాలయంలో, చిల్లకూరుఎంపీపీ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం వివిధ శాఖల అధికారులతో నిర్వహించడం జరిగింది.ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి శాఖ కు సంబందించి, ప్రజలకు ఉపయోగపడే పథకాలు గురించి, ప్రతీ శాఖ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కారం చేయడం జరిగింది. ముఖ్యం గా ఇటీవల కాలంలో కొందరు కావాలని తమ స్వార్థం కోసం, ప్రభుత్వ భూములను, తమ భూములు గా చెబుతూ, సాగు చేయడానికి ప్రయత్నం చేసారని, దానిని రెవిన్యూ అధికారులు అడ్డుకోవడం జరిగింది అన్నారు. ఎవరైనా తమ



వ్యక్తిగత రెవిన్యూ సమస్యలు వారే పరిష్కారం చేసుకోవాలి అని, అది ప్రభుత్వం మీద, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మీద చెప్పడం కరెక్ట్ కాదు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరూ బాగుండాలనే ఉద్దేశ్యం తో, ఎస్సి, ఎస్టీ లకు ప్రభుత్వభూమి ని ఇస్తున్న మహోన్నత వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చిల్లకూరు మండలం లో దాదాపు 1600ఎకరాలు పేదలకు ఇవ్వాలి అని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకొని ప్రస్తుతం అది దాదాపు గా పూర్తి కావచ్చింది అన్నారు. త్వరలోనే పేదలకు భూములను పంపిణీ చేసేందుకు అన్నీ విధాలుగా ప్రయత్నం చేస్తున్నామని, భూములను పంపిణీ చేసి, అందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉంచాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఆయన ఆశయాలు ఆలోచన లు ఎంతో గొప్పవని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో, విద్యార్థుల కు కావలసిన అన్నీ వసతులు ఏర్పాటు చేయాలనీ మండల విద్యా శాఖాదికారి కి సూచనలు ఇచ్చారు. అలాగే గ్రామాలలో విద్యుత్ అంతరాయము లేకుండా చూడాలని, చిల్లకూరు కి విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ లేదని, త్వరగా సమస్యలు లేకుండా, సంబంధిత అధికారులతో మాట్లాడి చూస్తానని హామీ ఇచ్చారు. ఫిషరీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రతీ పేద వాడు చేపలు తినాలని, ఫిష్ ఆంధ్ర అనే పథకం తీసుకొని వచ్చి, ప్రతీ గ్రామం లో ఒక చేపల దుకాణం ఏర్పాటు చేసి, ప్రజలందరికి నాణ్యమైన చేపలు అందించాలని జగన్ మోహన్ రెడ్డి ఉద్దేశ్యం అన్నారు. ప్రతీ శాఖ అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వపథకాలను ప్రజలకు చేరేలా చూడాలని తెలియజేసారు. అర్హులైన ఏ ఒక్కరికి కూడా ప్రభుత్వ పథకం అందలేదు అని ఎవరు కూడా పిర్యాదు చేయకుండా అధికారులు చూడాలని, అలా చూడని పక్షం లో ఎటువంటి అధికారిని అయినా ఉపేక్షించేది లేదని గట్టిగా హెచ్చరిక చేస్తున్నాను అన్నారు.విద్య, వైద్యం, వ్యవసాయం, కి సంబందించిన విషయాలలో మాత్రం ప్రజలు చాలా ఆనందం గా ఉన్నారని జడ్పీటీసీ మన్నెం శీనయ్య తెలిపారు. ఒక్క రెవిన్యూ శాఖ లో మాత్రమే కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటికి, ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదన్నారు.ప్రతీ ఒక్కరికి ప్రభుత్వపథకాలు అందేలా చూడటమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అన్నీ శాఖలఅధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. గూడూరు వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ యమునమ్మ, ఎంపీపీ తుపాకుల వెంకట రమణమ్మ,సొసైటీ ఛైర్మన్ చెవూరు నాగరాజు, మండలం వైసీపి కన్వినర్ పరందామరెడ్డి, ఎంపీడీఓ నిర్మలాదేవి, ఎమ్మార్వో శ్రీనివాసులు,ఎంపీటీసి లు చెంగయ్య, జానకి రామ్, ఎ ఎమ్ సి డైరెక్టర్ సంధాని, వివిధ శాఖలఅధికారులు, మండలవైసీపి నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసి లు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు విజయ భాయి




వైరా డివిజన్ సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: వైరా నియోజకవర్గం లో సుమారు 1670 ఫేక్ ఓట్స్ నీ గుర్తించి వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వారికి వాటి మీద తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. కలెక్టర్ సాధ్యమైనంత త్వరగా దీని మీద చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.. విజయ బాయి గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నీ ప్రజాక్షేత్రం లో ఎదుర్కొలేక ఓటమి భయం తో ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతోంది అని ఇలాంటి చర్యలతో కాంగ్రెస్ పార్టీ గెలుపు నీ ఆపలేరు అని హెచ్చరిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , ప్రజలు అప్రమత్తత తో వుండి పోరాడాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనిధి డిగ్రీ కళాశాల ఫ్రెషర్ డే వేడుకలు




మధిర సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: రెడ్డి గార్డెన్స్ నందు స్థానిక శ్రీనిధి డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ మిరియాల శ్యాం ప్రసాద్ అధ్యక్షతన ఘనముగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ వరంగల్ కి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అంకశాల సాంబశివరావు, శ్రీనిధి కళాశాలల గౌరవ చైర్మన్ అనిల్ నెహ్రూ, గౌరవ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి విశిష్ట అతిథి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి రమేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అనిల్ నెహ్రూ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ గమ్యం దిశగా అడుగులు వేయాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మీ తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశించినారు. సాంస్కృతి కార్యక్రమాలు భాగంగా జబర్దస్త్ ప్రవీణ్ అండ్ పైమా టీం తమ స్కిట్లతో విద్యార్థిని విద్యార్థులను ఆనందపరిచినారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 1969 తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారి న్యాయబద్ధమైన డిమాండ్‌ను పరిష్కరించాలి

ఖమ్మం సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: ఖమ్మం నగరంలో శనివారం స్థానికన్నా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మూలగుండ్ల శ్రీహరి మాట్లాడుతూ 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని వారికి గుర్తింపు కార్డులు , ఆరోగ్య నిమిత్తం కావాల్సిన హెల్త్ కార్డులు , డబుల్ బెడ్ రూమ్ ఇల్లు , పెన్షన్ , బస్సు మరియు రైలు పాస్లు , 69 ఉద్యమకారులుగా గుర్తింపు వున్నవారికి 2 ఎమ్మెల్సీ , ఒక




ఎంపీ సీటు ఇవ్వాలని , ప్రభుత్వం నుండి రావల్సిన సంక్షేమ పథకాలు , రాయితులు అందించాలని పైన ఉదహరించిన మా విన్నపాలను మీ పై అధిష్టానానికి విన్నవించి మాకు తగు న్యాయం చేసేవిధంగా మానిఫెస్టో లో పెట్టి ఎవరు మాకు న్యాయం చేస్తే వారికి రాష్ట్ర వ్యాప్తంగా వున్న మా ఉద్యమ కుటుంబాలు ఉద్యమ కారులు మీకు మా ఓటు రూపాన సహకరిస్తామని అన్నారు . తెలంగాణ రాష్ట్రములో 10 జిల్లా ల నుండి 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమములలో చురుగ్గా మేము అందరమూ పాల్గొనాము . ఆనాటి వారందరము తెలంగాణ రాష్ట్రముగా ఏర్పడినాము అనాడు విద్యార్థులు ఉద్యోగులు సకలజనులు కలిసి రాస్తా రోకో ధర్నాలు పికిటింగ్ లు మొత్తం ఒక సంవత్సరం పాటు నిరాహార దీక్షలు బందులు చేస్తూ అరెస్ట్ లు అయినాము . లాఠీ దెబ్బలు తిన్నాము . జైలుకు , సెంట్రల్ జైలుకు వెళ్ళాము . అయిన గత పాలకులు మమ్ములను ఆనాటి నుండి ఈనాటి వరకు మోసం చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కాబట్టి పై నిర్ణయానికి మేమంతా కలిసి కట్టుగా ప్రెస్ మీట్ ల ద్వారా నిర్ణయించుకున్నాము . రాబోయే ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని అందరికి వినతి పత్రాలు ఇస్తున్నాము . కావున దయతో అంగీకరించి పై విషయాలలో మాకు న్యాయం చేయగలరని కోరారు . ఈ కార్యక్రమంలో గౌర అధ్యక్షులు కుతంబాక శ్రీనివాసరావు , సెక్రటరీ సంగం వీరభద్రం , ఎండి ముజఫర్దీన్ , పసుపులేటి కృష్ణ , ఎన్ రమేష్ బాబు , పొదిలి వెంకటేశ్వర్లు , ఎం అప్పారావు , భవాని సింగ్ , రమి రెడ్డి , సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకూ ప్రచారంలో భాగంగా దుర్గ

**ఎనిమిది రోజు పినపాక నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ**

**పగిడేరు గ్రామ పంచాయతీ పరిధిలోని విప్పల గుంపు గ్రామం లో అభివృద్ధి అనేది శూన్యం**

పినపాక సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: పినపాక పరిధిలో పగిడేరు పంచాయితీకి ఏ ఒక్కరూ అభివృద్ధి చెయ్యలేదు,మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సహకారం తో 2017 లో నేను జెడ్పీటీసీ గా ఉన్నా సమయం లో వేసిన విద్యుత్ లైన్లు తప్ప. ఇంతవరకు అటువైపు



తిరిగి చూసినా నాయకుడు కరువైపోయారు.గడప గడపకు ప్రచారం లో భాగంగా మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పల గుంపు లో ప్రారంభించారు, విప్పల గుంపు గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విప్పల గుంపు గ్రామంలోని ప్రజలు మాకు సరైన రోడ్డు మార్గం లేదు,పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదు, మా పిల్లలు కి కులం సర్టిఫికెట్ ఇవ్వడం లేదు ,మమల్ని స్థానికులు గా గుర్తించడం లేదు, మాకు ఎలాంటి హక్కుల కల్పించడం లేదని చెప్పారు, 2017 లో మాకు ఇంటి నెంబర్ ఇప్పించారు, కరెంట్ లైన్ వేయించారు, కరెంట్ మీటర్ల ఇప్పించారు, ఉపాధి హామీ పథకం కార్డులు మంజూరు చేయించారు, ఇప్పుడు మమల్ని పట్టించుకోనే వాళ్ళు లేరు ,మా ఓట్లు కావాలి కానీ మమల్ని పట్టించుకోనే పరిస్థితి లో ఏ నాయకులు లేరని చెప్పారు.విప్పల గుంపు ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడు కుంటున్నాని పాల్వంచ దుర్గ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విప్పలగుంపు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చర్లలో ఘనంగా నాయి బ్రాహ్మణ దినోత్సవం

చర్ల సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: చర్ల వరల్డ్ బార్బర్ డే ప్రపంచ క్షౌర వృత్తి దారుల దినోత్సవం సందర్భంగా నేడు గాంధీ విగ్రహం ముందు శ్రీ ధన్వంతరి స్వామి వారికి పూలమాల అలకంరించి జెండా ఎగురవేశాము. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి తోటపల్లి మాధవ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు తోటపల్లి నరసింహ రావు, సంగెపు భీంరాజు మరియు సంఘ సభ్యులు రాంబాబు, అయినవేల్లి శ్రీను, రావిపూడి శ్రీనివాస రావు, గోరింట్ల శ్రీనివాస రావు, తరుణ్, ఆదినారాయణ, ఫిలిప్స్, గౌరయ్య, చక్రవర్తి, తోటపల్లి శ్రీను, తోటపల్లి నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.



## కొండపల్లి మున్సిపాలిటీ కిల్లా రోడ్డు ప్రభుత్వ ప్రాథమిక హెల్త్ సెంటర్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం




మైలవరం నియోజకవర్గం సెప్టెంబర్16 ఈరోజు ప్రతినిధి: మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం ప్రభుత్వ ప్రాథమిక హెల్త్ సెంటర్ కొండపల్లి ఖిల్లా రోడ్ నందు వైద్య అధికారులు , ఆశా వర్కర్లు ఏఎన్ఎం లతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐదవ డివిజన్ కౌన్సిలర్ మొగిలి దయ మాట్లాడుతూ రాష్ట్రానికి కావాల్సిన విద్య వైద్యానికి ముఖ్య ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెడుతున్న అనేకమైన ప్రజా కార్యక్రమాలను బట్టి మనం గర్వంగా భావించాలని తెలియజేశారు... ఆనాడు దిగవంత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్నో లక్షల కుటుంబాలు లబ్ధి పొందడం చూసి యావత్ భారతదేశం లో ఉన్న అనేక రాష్ట్రాలు సైతం ఆ పథకాన్ని వారి రాష్ట్రాల్లో అమలు పరచుకోవటం చాలా గొప్ప విషయం.. ఈ రోజున మన ముఖ్యమంత్రి తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల యొక్క ఆరోగ్యాన్ని తెలుసుకొని ప్రభుత్వానికి సరైన రీతిలో తెలియపరచి మీరందరూ ప్రజలకు చెరువుగా ఉండాలని తెలియపరిచారు...

## శ్రీశైల దేవస్థానం ఈవో లవన్నకు జైలు శిక్ష

శ్రీశైలం:సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: శ్రీశైల దేవస్థానం ఈవో లవన్నకు హైకోర్టు నెలరోజుల జైలు శిక్ష విధించింది.లవన్న గతంలో కడప మున్సిపల్ కమిషనర్ గా పనిచేసే సమయంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని పద్మావతి బాయికి చెందిన షాపులను, ఇంటి పై భాగంను మునిసిపల్ అధికారులు కూల్చేస్తున్నారంటూ 2020లో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. అయితే కోర్టు ఆదేశాలున్నా తన ఇంటిని కూల్చేశారని ఆమె మళ్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్ విచారించిన కోర్టు లవన్నకు జైలుశిక్ష విధించింది.



## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక వ్రతకల్పం పుస్తకాలు పంపిణీ

మధిర సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: నిత్యం పలు సేవా కార్యక్రమాలు చేస్తు నిరుపేదలకు, వృద్ధులకు ఏదో విధంగా సహాయం పడుతున్న మధిర సేవా సమితి నిర్వాహకులు పల్లపోతు ప్రసాదరావు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా పంపిణీ




చేసే వినాయక వ్రతకల్పం పుస్తకాలను ఈ సంవత్సరం కూడా వైరా రోడ్డులోని ఉమామహేశ్వర గోల్డ్ షాప్ నందు వినాయక చవితి సందర్భంగా వినాయకుని పూజ విధానం యొక్క వినాయక వ్రతకల్పం పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మదిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు, మధిర లైన్స్ క్లబ్ సెక్రటరీ వంగవీటి రాజశేఖర్,పసుమర్తి శ్రీనివాసరావు పబ్బతి ఉల్లేశ్వరరావు, వందనపు శ్రీనివాసరావు, పబ్బతి రమేష్, వేముల నవీన్ కుమార్, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, ఇరుకుళ్ళ సురేష్, దొడ్డ వెంకటనారాయణ, దాచేపల్లి రాము, చెడే రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు

సంపాదకీయం

ఆదివారం 17, సెప్టెంబరు 2023

## భూతాపాన్ని పెంచుతున్న వ్యవసాయం

శిలాజ ఇంధనాలే కాదు, ఆహారోత్పత్తి పద్ధతులూ వాతావరణ మార్పును విషమింప చేస్తున్నాయి. వాతావరణంలో అత్యధికకాలం ఉండే కార్బన్ డై ఆక్సైడ్‌ను ఉద్గారిస్తున్న శిలాజ ఇంధనాల వినియోగం భూతాపాన్ని ఎలా పెంచుతున్నదో మనకు తెలుసు. అయితే శిలాజ ఇంధనాల వలే వాతావరణ వైపరీత్యాలకు కారణమవుతున్న మరొక అంశం గురించి మనం పెద్దగా మాట్లాడుకోవడం లేదు. వ్యవసాయం, ఆహారం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. కొన్ని సమాజాలు మనుగడ కార్యకలాపాలలో భాగంగా కాలుష్య కారక వాయువులను ఉద్గారిస్తున్నాయి. మరికొన్ని సమాజాలు విలాస జీవనోత్సాహంలో భూతాపం పెచ్చరిల్లి పోవడానికి కారణమవుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని మరేరంగం కంటే వ్యవసాయమే సమాజాల మధ్య ఈ విభజనను సృష్టిస్తుందనడం స్పష్టం. 2018లో ప్రపంచవ్యాప్త హరిత గృహ వాయువుల ఉద్గారాలలో 11 శాతం ఆహారం నుంచి జరిగినవే కావడం గమనార్హం. వీటిలో 40 శాతం నెమరు వేసే పశువుల జీర్ణ వ్యవస్థల్లో కిణ్వ ప్రక్రియ నుంచి వెలువడినవి. ఆహారాన్ని ఉత్పత్తి చేసే జంతువులు శక్తిమంతమైన హరిత గృహ వాయువు మీథేన్‌ను ఉద్గారిస్తుంది. వ్యవసాయ సంబంధిత ఉద్గారాలలో మరో 26 శాతం నైట్రస్ ఆక్సైడ్‌వి. పంటల పోషణకు ఉపయోగించే కృత్రిమ ఎరువులు అంటే రసాయన ఎరువుల నుంచి మరో 13 శాతం మేరకు నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారమవుతుంది. వరి సాగు వల్ల సంభవిస్తున్న మీథేన్ ఉద్గారాలు మొత్తం వ్యవసాయ సంబంధిత ఉద్గారాలలో 10 శాతం మేరకు ఉంటాయి. సమస్యేమిటంటే రెండు భిన్నమైన వ్యావసాయిక ప్రపంచాలు ఉన్నాయి. ఒకటి పారిశ్రామిక వ్యవసాయం కాగా రెండోది జీవనాధార సేద్యం. పారిశ్రామిక వ్యవసాయ రంగంలో యంత్ర సహాయంతో పశువుల పెంపకం ద్వారా ఆహార ఉత్పత్తి జరుగుతుంది. మాంసాహారోత్పత్తికి ఉద్దేశించిన ఈ ఫ్యాక్టరీలలో చాలా పెద్ద సంఖ్యలో జంతువులను పెంచుతారు. ఉత్పాదితాలు భారీగా ఉండేందుకు ఉపయోగించే రసాయనాలు సైతం భారీ పరిమాణంలో ఉంటాయి. ఈ సాంద్ర ఆహార సాగు వ్యవస్థల యాజమాన్య పద్ధతులు జీవనాధార వ్యవసాయ ప్రపంచంలోని యాజమాన్య పద్ధతులకు భిన్నంగా ఉంటాయి. జీవనాధార వ్యవసాయ ప్రపంచంలో సన్నకారు, చిన్నకారు రైతులు తమ కమతాలలో కుటుంబ పోషణకు మాత్రమే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తారు. వారు అదే లక్ష్యంతో తమ వ్యవసాయ క్షేత్రాలలో పశు వులనూ పెంచడం జరుగుతోంది. ప్రపంచంలో పశు జనాభా అత్యధికంగా ఉన్న దేశాలలో భారత్ అగ్రగామిగా ఉన్నది. ఈ పశుగణాలలో అత్యధిక భాగం చిన్న రైతుల ఆధీంలోనే ఉన్నాయి. ఒక రైతు ఆదాయంలో 25 నుంచి 50 శాతం మేరకు అతడు పోషించే పశువుల నుంచే లభిస్తుంది. రైతులకు ఆర్థిక భద్రతను కల్పించడంలో ఆ ఆదాయం కీలక పాత్ర వహిస్తోంది. చాలా పెద్ద సంఖ్యలో ఉన్న పాడి పశువులు, ఇతర నెమరువేసే జంతువుల మొత్తం ఉద్గారాలు భూతాపాన్ని పెంచడంలో గణనీయమైన పాత్ర వహిస్తున్నాయి. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ వారి '2021 మూడో ద్వి వార్షిక నివేదిక' ప్రకారం పశువుల జీర్ణ వ్యవస్థలలోని కిణ్వ ప్రక్రియ నుంచి ఉద్గారమవుతున్న మీథేన్ భారతదేశ మొత్తం హరిత గృహ వాయువుల ఉద్గారాలలో 8 శాతం మేరకు ఉంటోంది. మరి ఈ ఉద్గారాలను నియంత్రించడమెలా? వరిసాగు విషయంలో కూడా ఇదే పరిస్థితి. వర్షపాతం అధికంగా ఉన్న ప్రాంతాలలో చిన్న రైతులు ఆ పంటను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అది అసంఖ్యాక కుటుంబాల జీవనాధార పంట. వరి సాగు చేసే ప్రాంతాలు పర్యావరణ పరంగా ఆరోగ్యకరంగా ఉన్నాయని నేను చెప్పబోవడం లేదు. అయితే పోషకాహారం, కోట్లాది ప్రజల జీవనో పాధిలో వరి నిర్వహిస్తున్న పాత్ర చాలా చాలా ముఖ్యమైనది, ఎంతమత్రం ఉపేక్షించలేనిది. అవును, విస్మరించలేము. ఎందుకంటే రైతులు కూడా వాతావరణ మార్పు పర్యవసానాల ప్రప్రథమ బాధితులే. అభివృద్ధి చెందుతున్న దేశాలలో రైతుల సంక్షేమానికి వాతావరణ మార్పు ప్రభావాల నుంచి అనేక విధాలుగా ముప్పు వాటిల్లుతోంది. తొలుత అవి పంట పెట్టుబడుల వ్యయం ఇతోధికంగా పెరిగిపోవడానికి కారణమవుతున్నాయి. దీనికి తోడు చాలా ప్రాంతాలలో నీటి పారుదల సదుపాయాలు సరిగా లేకపోవడం, ఇతర మౌలిక సదుపాయాలు కొరవడడమూ కూడా రైతుల జీవనోపాధిని దెబ్బతీస్తోంది. రెండోది ఆహార ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో వినియోగదారులలో అత్యధికులకు ఆహారం అందుబాటులో లేకుండా పోతోంది. మూడోది వాతావరణ వైపరీత్యాల వల్ల రైతులు పదేపదే నష్టపోతున్నారు. వరదలు, కరువు కాటకాలు, తెగుళ్లు, రుతువులకు అనుగుణంగా లేని శీతోష్ణ పరిస్థితుల వల్ల రైతులకు వాటిల్లుతున్న నష్టం అంతా ఇంతా కాదు. కనుక వ్యవసాయంపై వాతావరణ మార్పు ప్రభావాలను సమగ్రంగా చర్చించాల్సిన అవసరమున్నది. ఆహారోత్పత్తి పద్ధతుల వల్ల పెరుగుతోన్న భూతాపం విషయంపై యుఎన్ఎఫ్‌సిసిఇ ప్రస్తుతం గోడమీది పిల్లి లాగా వ్యవహరిస్తోంది. కేంద్రీకృత ఆహారోత్పత్తి వ్యవస్థల వల్ల పర్యావరణానికి జరుగుతున్న హానిని అరికట్టే విషయంలో గట్టిగా వ్యవహరించేందుకు అది తిరస్కరిస్తోంది. ఎందుకని? మాంసాహార వినియోగం అత్యధికంగా ఉన్న పారిశ్రామిక సమాజాలతో ఆ ఆహారోత్పత్తి వ్యవస్థలు అనుసంధానమై ఉండడంవల్లే కాదూ? మరి మార్గాంతర కార్యాచరణ సైతం అంత సులభమేమీ కాదు. నెదర్లాండ్స్‌నే చూడండి. నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించాలని ఆ యూరోపియన్ దేశ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు రైతులు తమ పశుసంపదను గణనీయంగా తగ్గించుకోవల్సి ఉంది. పాలకులు అయితే నిర్దేశించారు. రైతులు అంగీకరిస్తారా? అంగీకరించలేదు. నిరసనలు ప్రజ్వరిల్లాయి. అంతిమంగా ఆదేశించిన ప్రభుత్వమే కూలిపోయింది. న్యూజీలాండ్ విషయాన్ని కూడా చూద్దాం. ఆ దేశంలో ఆవుల ఉత్పాదక సామర్థ్యం చాలా హెచ్చు స్థాయిలో ఉంటుంది. న్యూజీలాండ్ హరిత గృహ వాయువుల ఉద్గారాలలో ఇంచుమించు సగభాగం ఆవుల వల్ల జరుగుతున్నవే కావడం గమనార్హం. దీనితో రైతులు తాము పోషిస్తున్న పశువుల సంఖ్య, వాటికి వినియోగిస్తున్న దాణా పరిమాణం ప్రాతిపదికగా పన్ను చెల్లించాలని న్యూజీలాండ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఫలితంగా ప్రతిపాదిత పన్ను వసూలును ప్రభుత్వం వాయిదా వేసింది. మాంసం ఉత్పత్తి విషయం కూడా చాలా వివాదాస్పదమైనది. మాంసాహార ఉత్పత్తిదారులు సాదాసీదా వ్యాపారస్తులు ఏమీ కాదు. అన్ని విధాల బలమైనవారు. శిలాజ ఇంధనాల పరిశ్రమల యాజమాన్యాలకు ఎంత పలుకుబడి ఉన్నదో వీరికీ అంతే పలుకుబడి ఉన్నదనడం నిజం చెప్పడమే. మాంసాహార ఉత్పత్తి పద్ధతులు భూతాపం పెచ్చురిల్లిపోవడానికి కారణమవుతున్నాయన్న వాస్తవాన్ని మనం కనీసం అంగీకరించి తీరాలి.

# జి-20 మోడీ సొంత ప్రచార కార్యక్రమమే !




సదస్సు సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన బ్రహ్మాండమైన కటౌట్లతో సహా ప్రచారార్భాటమంతా కూడా మోడీని అంతర్జాతీయ వేదికపై ముఖ్యమైన వ్యక్తిగా చూపించే యత్నం చేశారు. ఈ సదస్సును కవర్ చేయడానికి వచ్చిన విదేశీ మీడియా వెంటనే దీన్ని గుర్తు పట్టేలానే ఈ వ్యవహారం వుంది. మోడీ తన వ్యక్తిగత పేరు ప్రతిష్టలను పెంచుకోవడానికి, వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన విజయావకాశాలను మెరుగు పరుచుకోవడానికి ఈ సదస్సును దారుణంగా దుర్వినియోగ పరిచారంటూ బ్రిటీష్ వార్తాపత్రిక 'ది అబ్జర్వర్' తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది. ఏమీ లేకపోయినా మోడీని విశ్వగురుగా చూపించే మరో కార్యక్రమంగా జి-20 సదస్సు మిగిలిపోతుంది. ఉక్రెయిన్ యుద్ధంపై నెలకొన్న తీవ్ర అభిప్రాయ భేదాలను దృష్టిలో వుంచుకుంటే, న్యూఢిల్లీలో జరిగిన జి-20 సదస్సు, అన్ని సభ్య దేశాల ఆమోదంతో సంయుక్త డిక్లరేషన్‌ను ఆమోదించడం ఆ సదస్సు సాధించిన విజయంగా చెప్పవచ్చు. 2022 నుండి 2025 వరకు జి-20కి అధ్యక్షత వహించిన, వహించబోతున్న నాలుగు దేశాలు-భారత్, ఇండోనేషియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాలు చేసిన సంయుక్త కృషి కారణంగానే ఉక్రెయిన్ యుద్ధం గురించి చెబుతున్న 8 పేరాగ్రాఫ్‌లపై విజయవంతంగా చర్చలు జరిగాయి. ఉక్రెయిన్ యుద్ధంపై గల సెక్షన్‌లో, దురాక్రమణ దారుగా రష్యా గురించి ఎలాంటి ప్రస్తావన లేదు-అమెరికా, పశ్చిమ దేశాలు అంగీకరించిన విషయం ఇది. బ్రిక్స్ శక్తివంతమైన వేదికగా ఎదుగుతున్న సమయంలో, ఒక డిక్లరేషన్‌ను ఆమోదించడంలో విఫలమైతే జి-20 పలచనైపోతుందనే వాస్తవాన్ని గుర్తెరిగి రష్యా దూకుడును ఖండించాలన్న వారి దృఢమైన వైఖరి నుండి వెనక్కి మళ్ళారు. చైనాను ఎదుర్కోడానికి భారత్‌ను కీలకమైన మిత్రదేశంగా బైడెన్ చూస్తున్నారు. అందువల్ల నరేంద్ర మోడీ, భారత్ రెండూ జి-20 సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు పొందేలా చూడాలని అమెరికా చాలా ఆసక్తిగా వుండడం ఇందుకు మరో కారణమని చెప్పవచ్చు. అంతర్జాతీయ ఆర్థిక అంశాలపై చర్చించే వేదికగా జి-20 మొదలైంది. ఆగేయాసియా ఆర్థిక సంక్షోభం తర్వాత 1999లో ఇది ఏర్పడింది. నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణల పంథాను అనుసరించడం వల్ల తలెత్తిన సంక్షోభ భారాన్ని పంచుకునేందుకు వర్ధమాన దేశాలను కూడా కలుపుకోవాలని సంపన్న దేశాలు భావించడంతో జి-7 కాస్తా జి-20గా విస్తరించింది. 2008లో అంతర్జాతీయంగా ఆర్థిక మాంద్యం నెలకొన్న నేపథ్యంలో అప్పటివరకు మంత్రిత్వ స్థాయిలో జరిగే వార్షిక సంప్రదింపులను ప్రభుత్వాధి నేతల సదస్సుగా మార్చారు. జి-20 అధ్యక్ష బాధ్యతలు సభ్య దేశాల మధ్య ప్రతి ఏటా మారుతూ వుంటాయి. జి-20 వార్షిక సదస్సు పలు అంశాలను చర్చించి, ఒక డిక్లరేషన్‌ను ఆమోదిస్తుందని అనుభవం తెలియచేస్తోంది కానీ, సభ్య దేశాలన్నీ అమలు చేయగలిగేలా నిర్ణయాలు తీసుకునే సంస్థ కాదిది. జి-20 సదస్సులనేవి ఒక రొటీన్ వ్యవహారంగా మారిపోయాయి. ఈ సదస్సుల్లో ఆర్థికాంశాలు చర్చిస్తారు, కొన్ని ప్రతినలు కూడా చేస్తారు, కానీ వాటి అమలుకు కట్టుబడి వుండడంగానీ లేదా పర్యవేక్షించడంగానీ వుండదు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు ఉధృతమయ్యాయి. ఇది సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధానికి దారి తీసింది. ఈ ప్రచ్ఛన్న యుద్ధంలో అమెరికా, దాని మిత్రపక్షాలు ఒకవైపు. చైనా-రష్యా మరోవైపు నిలిచాయి. గతేడాది బాలి సదస్సులో ఎజెండా లోకి ఉక్రెయిన్ యుద్ధాన్ని తీసుకురావడానికి జి-7 దేశాలు పట్టుబట్టాయి. కానీ దానివల్ల చీలికలు ఏర్పడ్డాయి. చివరకు సంయుక్త డిక్లరేషన్‌ను వెలువరించే సాంప్రదాయాన్ని కూడా గందరగోళంలో పడేసింది. అంతర్జాతీయ పేద దేశాల వాణిగా జి-20 సదస్సును చూపించాలని నరేంద్ర మోడీ, భారత్ బృందం భావించాయి, అందుకోసం కృషి చేశాయి. అమెరికాతో సన్నిహితమైన వ్యూహాత్మక పొత్తును పెట్టుకుంటున్నప్పటికీ, మారుతున్న ప్రపంచ పరిస్థితులు, పెరుగుతున్న బహుళ ధృవ వైఖరులను దృష్టిలో వుంచుకుంటే, భారత్‌ను అంతర్జాతీయ పేద దేశాల ఛాంపియన్‌గా చూపించుకోవాల్సిన అవసరం వుందని మోడీకి తెలుసు. అయితే, వర్ధమాన దేశాలు, నిరుపేద దేశాలు ఎదుర్కొంటున్న సమకాలీన సమస్యలపై న్యూ ఢిల్లీ డిక్లరేషన్‌లో ఎలాంటి నిర్దిష్టమైన లేదా చెప్పుకోదగ్గ అంశం లేదు. వాతావరణ మార్పులు, ఆ కారణంగా ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కొనడానికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చడం వంటి కీలకమైన అంశంపై కేవలం సాధారణ ప్రకటనలు మాత్రమే వెలువడ్డాయి. వాతావరణ విపత్తులను ఎదుర్కొనడానికి వర్ధమాన దేశాలకు ఈ క్లైమేట్ ఫైనాన్సింగ్ చాలా కీలకం. వాతావరణ మార్పులను ఎదుర్కొనడానికి అవసరమైన ఆర్థిక సాయం కోసం వంద బిలియన్ల డాలర్లను సమీకరించేందుకు పారిస్ సదస్సులో పారిశ్రామిక దేశాలు ఇచ్చిన హామీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్న చందంగా వుంది. క్లైమేట్ ఫైనాన్స్‌పై వర్ధమాన, పేద దేశాల డిమాండ్లు ఈ డిక్లరేషన్‌లో ప్రతిబింబించలేదు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పెరుగుతున్న రుణ ఇబ్బందులను తగ్గించేందుకు, వారిపై భారాన్ని తొలగించేందుకు ఎలాంటి వాస్తవిక చర్యలు ఇందులో లేవు. అమెరికా నిరంతరాయంగా పెంచుతున్న వడ్డీ రేట్ల వల్ల గత సంవత్సర కాలంలో పేద దేశాల రుణ భారాలు దాదాపు 800 బిలియన్ల డాలర్ల మేర పెరిగిన విషయాన్ని ప్రస్తావించడంలో డిక్లరేషన్ విఫలమైంది. తమ రుణాల చెల్లింపు బాధ్యతల కారణంగా తీవ్రంగా ఇబ్బందులు పాలవుతున్న 60 దేశాలకు రుణాలను రద్దు చేస్తామన్న హామీ కూడా ఆ డిక్లరేషన్ ఇవ్వలేకపోయింది. ఐక్యరాజ్య సమితి విధించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంపై శీఘ్రగతిన పురోగతిని సాధించాలని డిక్లరేషన్ పిలుపునిచ్చింది. 2015లో వీటిని ప్రారంభించారు. 2030 కల్లా పూర్తి చేయాల్సిన అవసరం వుంది. ఇప్పటి వరకు, 17 లక్ష్యాల అమల్లో కేవలం 12 శాతం పురోగతి మాత్రమే జరిగింది. అయితే వాటిని సాధించేందుకు మరింతగా కృషి చేయాలంటూ దేశాలకు పిలుపివ్వడంతోనే డిక్లరేషన్ సంతృప్తి పడాల్సి వచ్చింది. ఆఫ్రికన్ యూనియన్‌ను శాశ్వత సభ్య దేశంగా చేర్చుకోవడమొక్కటే జి-20లో పేద దేశాలకు అనుకూలంగా తీసుకున్న ఏకైక సానుకూల చర్యగా వుంది. అయితే సదస్సు వెలువల ఏం జరిగింది, సదస్సు నేపథ్యంలో ఏం జరిగిందన్నది ఇక్కడ ప్రాధాన్యత గల అంశాలుగా వున్నాయి. సదస్సుకు ముందు రోజు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మోడీతో ద్వైపాక్షిక సమావేశం జరిపారు. జెట్ ఇంజన్లు, సాయుధ డ్రోన్‌లు తదితరాల కొనుగోలు కోసం కిందటిసారి మోడీ అమెరికాలో పర్యటించినపుడు అంగీకారం కుదిరిన రక్షణ ఒప్పందాలను ఖరారు చేసుకోవడానికి బైడెన్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. ఇరు దేశాల మధ్య సైనిక సహకారాన్ని మరింతగా పెంచుకోవడంలో అమెరికా నావికాదళం, మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ మధ్య కుదిరిన సెకండ్ మాస్టర్ షిప్ రిపేర్ అగ్రిమెంట్ నిర్ధారణ కూడా వుంది. దీనితో అమెరికా నావికాదళం ఆస్తులు, ఇతర విమానాలు, నౌకల నిర్వహణ, మరమ్మతులకు భారత్ ఒక కేంద్రంగా ఆవిర్భవించింది. అమెరికా కోళ్ళ, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రధానమైన కస్టమ్స్ సుంకాలను ఉపసంహరించుకోవడం ద్వారా భారత్, అమెరికాకు రాయితీలు కూడా ఇచ్చింది. యాపిల్స్, బాదం, పప్పులు, అమెరికా నుండి వచ్చే ఇతర వ్యవసాయ ఉత్పత్తులపై కస్టమ్స్ సుంకాలను కూడా భారత్ తగ్గించింది. ఉక్రెయిన్ యుద్ధంపై నీరుగార్చిన నిబంధనలతో సహకరించేలా అమెరికన్లను బుజ్జగించాలని మోడీ భావించారు. అందుకే భారత రైతులను పణంగా పెట్టి అమెరికాకు ఈ రాయితీలను ఇచ్చారు. భారత్-మధ్య ప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ (ఐఎంఇసి)ని ఏర్పాటు చేయడంపై ఒప్పందం కుదుర్చుకోవడం ఈ సదస్సు నేపథ్యంలో వెలువడిన రెండో ప్రకటన. ఇది కూడా అమెరికా చొరవతోనే జరిగింది. ఈ కారిడార్‌లో రైలు, సముద్ర మార్గాల అభివృద్ధి కూడా ఇమిడి వుంది. ఈ మార్గాలు భారత్‌ను మధ్య ప్రాచ్యం ద్వారా యూరప్‌కు అనుసంధానిస్తాయి. ఈ మొత్తం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థికాంశాలు, వివిధ ప్రాజెక్టుల ఫైనాన్సింగ్ వంటి వివరాలు లేవు. చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్‌కు ప్రతిగా ఐఎంఇసిని తయారు చేయాలన్నది ఇక్కడ అమెరికా ఆలోచన అని వేరే చెప్పనక్కరలేదు. జి-20 ప్రధాన బహుళార్ధ వేదికగా అసమర్ధమైనదిగా ఇప్పటివరకు సాగిన ప్రక్రియ నిరూపించింది. ఎందుకంటే ఇక్కడ జి-7 దేశాలు, వాటి మిత్రపక్షాలే ఆధిపత్యం చెలాయించాయి. అయితే, భారత్ అధ్యక్ష బాధ్యతలకు సంబంధించినంతవరకు చూసినట్లైతే జి-20 సదస్సుకు ఇతర ఉపయోగాలు వున్నాయి. మోడీ నాయకత్వం వల్ల భారత్‌కు చాలా లాభం కలిగిందని ఊదరగొట్టవచ్చని ఈ జి-20 సదస్సును నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం భావించాయి. మోడీ ప్రతిష్టను దేశీయంగా పెంచుకోవాలన్న తాపత్రయంతో పెద్దఎత్తున హంగామా చేశారు. గత ఏడాది కాలంలో జి-20 సమావేశాల కోసం ఏకంగా రూ. 4100 కోట్లకు పైగా ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. జి-20 కోసం చేసిన బడ్జెట్ కేటాయింపులు కేవలం రూ.990 కోట్లుగా వున్నాయి. సదస్సు సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన బ్రహ్మాండమైన కటౌట్లతో సహా ప్రచారార్భాటమంతా కూడా మోడీని అంతర్జాతీయ వేదికపై ముఖ్యమైన వ్యక్తిగా చూపించే యత్నం చేశారు. ఈ సదస్సును కవర్ చేయడానికి వచ్చిన విదేశీ మీడియా వెంటనే దీన్ని గుర్తు పట్టేలానే ఈ వ్యవహారం వుంది. మోడీ తన వ్యక్తిగత పేరు ప్రతిష్టలను పెంచుకోవడానికి, వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన విజయావకాశాలను మెరుగు పరుచుకోవడానికి ఈ సదస్సును దారుణంగా దుర్వినియోగ పరిచారంటూ బ్రిటీష్ వార్తాపత్రిక 'ది అబ్జర్వర్' తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది. ఏమీ లేకపోయినా మోడీని విశ్వగురుగా చూపించే మరో కార్యక్రమంగా జి-20 సదస్సు మిగిలిపోతుంది.

## మేఘాలు ముఖం చాటేశాయి..

ఆకాశ మైదానంలో
కారు మబ్బుల క్రీడాకారుల
ఉరుకులు పరుగులు లేవు...!
భారత్ బంద్‌కు పిలుపు ఇచ్చిన
నగరంలా నిర్మానుష్యంగా వుంది
గగనం..!!

వాతావరణంలో మార్పులు వస్తున్నాయని
ఎదురు చూసిన అన్నదాతలకు
నిట్టూర్పుల మబ్బులే కనిపించాయి..!

ఈ ఖరీఫ్‌లో పంట కాలువలకొచ్చిన
అరకొర నీటితో వరి నాట్లను
రైతులు ఉత్సాహంగా ప్రారంభించారు..!

పగలూ రాత్రీ అన్నదాతలు
నింగి వంక చూస్తున్నారు గాని..
నల్ల మబ్బుల జాడ వారికి దొరకటం
లేదు..!

పొరుగు రాష్ట్రాలలో సైతం
భారీ వర్షాలు కురవక పోవటంతో
పలు ప్రాజెక్టులలో జలకన్యలు
ఆనంద నృత్యాలు చేయడం లేదు..!?
అన్ని కాలువలలో జలాలు తగ్గు ముఖం
పట్టాయి..!

వరి పొలాల్లోకి నీరు పారుదల లేక
పుడమి తల్లి మట్టి గుండె పగులు
బారుతోంది..!
పచ్చ పచ్చని పైరు రంగు మారుతోంది...!!!

నేల తల్లిని నమ్ముకున్న రైతులు
కుమిలిపోయె..!
శూన్యంలో మబ్బులు కానరావు
ఎందుకో.. ఈ సారి మేఘాలు
అన్నదాతలకు



ముఖం చాటేశాయి .. అవకాశ రాజకీయ
నేతల్లా..!?

– జి.సూర్యనారాయణ,

## విజయభేరి సభను విజయవంతంచేయాలి



**టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహన సభ్యులు పామేనా భీం భారత్**

ఈరోజు ప్రతినిధి: షాబాద్: టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యులు పామేనా భీం భరత్ రేపు తుక్కు గూడలో జరగబోయే విజయభేరి బహిరంగ సభకు పామేనా బీమ్ భరత్ ఆధ్వర్యంలో షాబాద్ మండలం నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ తోసభ ప్రగానం చేరుకోవాలని అదేవిధంగా సభ విజయవంతం అవ్వడానికి ప్రతి కార్యకర్త దృఢ సంకల్పంతో ముందుకు రావాలని అన్నారు,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే మన ప్రియతమా నాయకురాలు సోనియా గాంధీ , భవి భారత ప్రధాని రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ , వచ్చేటటువంటి సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు నేటి కార్యకర్తలే రేపటి నాయకులు అవ్వడానికి కృషి పట్టుదలతో పనిచేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సురేందర్ రెడ్డి , డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవ రామ్, ఎంపీటీసీ మల్లేష్, మాజీ సర్పంచ్ ముక్కు రవి సీనియర్ నాయకులు అక్తర్ పాషా, రజక సంఘం నాయకులు లక్ష్మణ్,వేణు, ఆనందు, ఆంజనేయులు,నర్సిములు, ప్రభాకర్, ప్రవీణ్, రాంచంద్రయ్య, నర్సిములు, జగన్, మాణిక్యం,బాలరాజ్, యాదయ్య, సుదర్శన్,దయాకర్.

## రాష్ట్రం మద్యం తెలంగాణ గా మారింది: ప్రవీణ్ కుమార్



తాండూర్ ఈరోజు ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం మద్యం తెలంగాణ గా మారిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం రోజు తాండూర్ పర్యటన పర్యటనలో వచ్చిన సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అసైన్మెంట్ భూములను అమ్ముకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పూర్తి వివరాలు అన్యాయం జరుగుతోందని పాలమూరు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇప్పటికే పూర్తి కావాలని ఇప్పుడు ప్రారంభిస్తాం. చేస్తుండడం చూస్తుంటే ఎన్నికల కోసంఅన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎవరితో పొత్తు పొత్తు పెట్టుకోకుండా బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ చంద్రశేఖర్ ముదిరాజ్ నాయకులు సత్యమూర్తి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 28 వ తేది నుండి సమ్మె బాట పట్టనున్న మధ్యాహ్నం భోజన కార్మికులు



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 16, ఈరోజు ప్రతినిధి: ఈ నెల 28 వ తేది నుండి సమ్మె బాట పట్టనున్న మధ్యాహ్నం భోజన కార్మికులు అని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సీఐటీయు ఆధ్వర్యంలో శనివారం రోజున జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాలలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం సీఐటీయు జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టె నిర్వహకుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని గత కొన్ని సంవత్సరాలుగా సమస్యలు పరిష్కరించాలని అనేక ఆందోళన, పోరాటాలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెరిగిన వేతనాలు, పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని పెరిగిన ధరలను అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 27 వ తేదీ లోపు సమస్యలు పరిష్కారం చేయకపోతే 28 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రబియా సరిత పోసక్క రఫియా తిరుపతి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలో శాంతి భద్రతలు తప్పక పాటించాలి



చేవెళ్ల సెప్టెంబర్ 16, ఈరోజు ప్రతినిధి: వినాయక చవితి వాడ వాడలా జరుపుకుంటున్న తరుణంలో శాంతిభద్రతలు తప్పకుండా పాటించాలని సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. వినాయక చవితినెలకొల్పు తున్న సందర్భంగా నియమ నిబంధనలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. గణేష్ విగ్రహ ప్రతిష్ఠ, పందిళ్ళు మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి నియమ నిబద్ధత ఉన్న వ్యక్తిని ఆర్గనైజేషన్ సభ్యుడిగా ఎంచుకోవాలని కోరారు. కమిటీల సభ్యుల యొక్క వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియజేయాలన్నారు. పంచాయతీ స్థలం ప్రయివేట్ స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థలయజమాని లేదా సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఆధృవీకరణ పత్రాలను పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని కోరారు. పోలీస్ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాట్లు చేయరాద న్నరు. పోలీస్ శాఖతో పాటు ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పందిళ్ళు మండపాలువద్ద ముందస్తుగా ఇసుక మరియు నీళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. పందిళ్ల మండపాల లో అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో తగు జాగ్రతలు వహించాలన్నారు. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాల న్నారు. గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల వివరాలు, నిమజ్జనం చేసేతేదీని, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలన్నారు. ఏవైనా మార్పులు ఉండే తక్షణమే స్థానిక పోలీసులకు తెలియపరచాలన్నారు. పందిళ్ళు మండపాలు వద్ద శబ్దకాలుష్య క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ నింబంధనలు పాటించాలని రాత్రి వేళల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కావలా ఉండాలని, రాత్రి సమయాలలో పందిళ్ళు మండపాలలో విలువైన వస్తువులు ఉంచరాదరని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రదీప్ కుమార్, వీరబ్రహ్మం పోలీస్ సిబ్బంది కరెంటు ఏఈ ఆర్ఐ రాజేష్ గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు వివిధ గ్రావాల సర్పంచులు పాల్గొన్నారు....

## రైతులకు పంట రుణమాఫీపై అవగాహన కార్యక్రమం



శంకరపట్నం సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: శంకరపట్నం మండలం వ్యవసాయ శాఖ పరిధిలోని వివిధ రైతు వేదికల్లో ఆయా గ్రామాల రైతులకు ప్రభుత్వం కల్పించిన పంటల రుణమాఫీపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేశవపట్నం, తాడికల్, కన్నాపూర్, కాచాపూర్ రైతు వేదికల్లో ఆయా క్లస్టర్ల పరిధిలోని గ్రామ రైతులకు యూబిఐ, కేడీసిసి, టిజిబి, ఇండియన్ బ్యాంక్ అధికారులతో రైతుల సందేహాలను నివృత్తి చేశారు.

## ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డు కొరకు ఈ-కెవైసి చేయించాలి



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 16, ఈరోజు ప్రతినిధి: :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంతో ఆరోగ్యశ్రీ పథకం పరిధిని 2 లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయలకు పెంచి ఉచితంగా వైద్య సేవలు అందించనుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతీలాల్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో ఈ.డి.ఎం. సునిల్తో కలిసి ఈ -కెవైసి చేసి లబ్దిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. తెల్లరేషన్ కార్డు కలిగిన లబ్దిదారులు చౌకధరల దుకాణాల వద్ద తమ ఈ-కె.వై.సి. ప్రక్రియను పూర్తి చేసుకొని ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డును పొంది ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యశ్రీ కార్డు కొరకు అన్ని కామన్ సర్వీస్ సెంటర్ల నందు ఈ -కె.వై.సి. చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 80 శాతం ఈ-కెవైసి పూర్తి చేయడం జరిగిందని, మిగతా వారి కోసం ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించడం జరిగిందని, ఈ నెల 30వ తేదీ వరకు పూర్తి స్థాయిలో రేషన్కార్డు లబ్దిదారులు తమ ఈ-కెవైసి పూర్తి చేసుకునే విధంగా రేషన్ డీలర్లు అవగాహన కల్పించాలని, ఈ-కె.వై.సి. పూర్తి అయిన తరువాత ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు క్రింద అత్యవసర చికిత్సలు, ఊపిరితుత్తులు, కాలేయం, గుండె, కిడ్నీ, న్యూరో సంబంధిత శస్త్రచికిత్సలతో పాటు అనేక వైద్య సేవలు అందించడం జరుగుతుందని, నిరుపేదలకు ఆరోగ్యశ్రీ కార్డు ఒక వరమని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

**ఎస్.సి. కార్పొరేషన్ జనరల్ మేనేజర్ బి. ఆనందకుమార్**




మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 16, ఈరోజు ప్రతినిధి: దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో లబ్ది పొందిన లబ్దిదారులు తాము ఎంచుకున్న యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎస్.సి. కార్పొరేషన్ జనరల్ మేనేజర్ బి.ఆనంద్ కుమార్ తెలిపారు. శనివారం ఎస్.సి. కార్పొరేషన్ జిల్లా ఈ.డి. సిహెచ్. దుర్గాప్రసాద్ కలిసి దళితబంధు పథకంలో భాగంగా మంజూరైన జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని సెరామిక్స్ ఇండస్ట్రీ, భీమారం మండల కేంద్రంలోని ఫిష్ పాండ్, జైపూర్ మండలం షెట్పల్లి గ్రామంలోని టెంట్ హౌజ్ యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.సి. కార్పొరేషన్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దళితబంధు పథకం మొదటి విడతలో నియోజకవర్గానికి 100 మంది లబ్దిదారుల చొప్పున ఎంపిక చేసి దళితబంధు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో లబ్ది పొందిన వారు తాము పొందిన నిధులను పెట్టుబడిగా వినియోగించి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యు సి సమావేశాల్లో బీసీ డిమాండ్ పై తీర్మానం చేయాలి

**బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు**



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 16,ఈరోజు ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యు సి సమావేశాల్లో బీసీ డిమాండ్ పై తీర్మానం చేయాలని బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని జన్మభూమి నగర్ లో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు నాయకులు మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే సి డబ్ల్యూ సి సమావేశాల్లో బీసీల న్యాయమైన డిమాండ్ పై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18 వ తేదీ నుండి ప్రారంభ కాబోయే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలో కేంద్రంలోని బిజెపి బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి చట్ట సభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్ బీసీ నాయకులు బోడెంకి మహేష్ ములుగురు వెంకటేష్ కొత్తకొండ రమేష్ నరేందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరెలు పంపిణి చేసిన డీసీసీ అధ్యక్షురాలు



లక్షెట్టిపేట, సెప్టెంబర్,16, ఈరోజు ప్రతినిధి: లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల మహిళలకు మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ స్థానిక విశ్రాంతి భవనంలో బతుకమ్మ చీరెలు పంపిణి చేశారు. కొక్కిరాల రఘుపతి రావు మెమోరియల్ ట్రస్ట్ ద్వార చీరెలు పంపిణి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎనిమిది ఏండ్లు గా ప్రజా క్షేత్రం లో ఉంటూ ట్రస్ట్ ద్వార ప్రజాసేవకే అంకితమయ్యామని రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ను గెలిపించినట్లయితే ప్రజలకు మరింత సేవ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్,పట్టణ అధ్యక్షుడు అరిఫ్,కౌన్సిలర్ చింత సువర్ణ,నాయకులు వెంకటేష్,విజయ్,షేఫీ,తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం



చేవెళ్ల సెప్టెంబర్16, ఈరోజు ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు 6 వ రోజు నిరవదిక సమ్మె బాట పట్టారు చేవెళ్ల డివిజన్ లో తల పెట్టిన సమ్మెను సీఐటీయూ దవేందర్ తో నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యులు పామేనా భీం భరత్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడితే పోయేదే ముంది బానిస సంకెళ్లు తప్ప పోరాడితేనే మన సమాష్యలు పరిష్కారం అవుతాయి అంటూ ప్రతి గ్రామం లో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పడి 35 సంవత్సరాలు కావస్తున్న ప్రతి సంవత్సరం ఉద్యమాలు చేయవలసిన వస్తుంది, మీరు ఏ కార్యక్రమం తీసుకున్న మేము అండదండగ ఉంటామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ అన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలో లోకి వస్తే మీరు కోరుకొనే దీమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డీసీసీ జనరల్ సెక్రెటరీ భార్గవ రామ్, మాజీ సర్పంచ్ ముక్కు రవి, అక్తర్ పాషా,ఆనందు, ప్రభాకర్, ప్రవీణ్, బాలరాజ్, రఘు, యాదయ్య, నవీన్,నరేందర్, రాంచందర్, నర్సిములు, దయాకర్, తదితరులు ఉన్నారు...

# అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం విధానం మారాలి

**సమస్యలు పరిష్కారం చేసి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలి**

**మంచిర్యాల ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన, ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేత**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 16, ఈరోజు ప్రతినిధి: తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయు) ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఇంటి వరకు ర్యాలీ తీసి, ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కు పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రం అందజేశారు . ఈ సందర్బంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం స్పందించి, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిస్కారం కోసం కృషి చేయాలని కోరారు. అదేవిధంగా సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా సమ్మెలో ఉన్న అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రసన్న యూనియన్ నాయకురాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై సకల జనుల సమ్మె చేసి అన్ని పనులు బందు పెట్టి తెలంగాణ సాధించుకున్నామని , అప్పుడు అంగన్వాడీ సెంటర్లు బందు పెడితే రాని ఇబ్బందులు ఇప్పుడు మా సమస్యలు పరిష్కరించాలని న్యాయంగా సమ్మె నోటీస్ ఇచ్చి సెంటర్ లు బందు పెడితే ఎందుకు ఇబ్బందులు అవుతుందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విదంగా ఈ రోజు అంగన్వాడీ ఉద్యోగులు రోడ్డు మీదకి రావడానికి కారణం ఈ ప్రభుత్వమే నని, ఈ ప్రభుత్వం తమకు అన్యాయం చేసే విధానాలు మార్చుకోవాలని కోరారు. న్యాయమైన డిమాండ్స్ పరిష్కరం చేసి, అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, ప్రభుత్వం పెంచిన వయోపరిమితిని 60 సం, లకు కుదించాలననారు.

ప్రభుత్వం దృష్టికి తిసుకుపోతా: ఎమ్మెల్యే నడిపెల్లి

అనంతరం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ.. అంగన్వాడీ లో సమస్యలు రాష్ట్ర మంత్రి దృష్ఠకి తీసుకొని వెళ్తానని చెప్పారు. సంబంధించిన అధికారులు అంగన్వాడీ కేంద్రాని తాళాలు పగలకొట్టకుండా జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడతానని, సమస్యలు పరిష్కరం కోసం నా వంతుగా కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు పద్మ,, అనసూర్య, భాగ్య, ఉపాధ్యక్షులు, కళావతి మీనాక్షి సహాయ కార్యదర్శులు, అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా వినాయక వ్రతకల్పం పుస్తకాలు పంపిణీ




మధిర సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో మధిర సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా కమిటీ సభ్యులు పల్లపోతు ప్రసాదరావు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా పంపిణీ చేసే వినాయక వ్రతకల్పం పుస్తకాలను ఈ సంవత్సరం కూడా వైరా రోడ్డులోని ఉమామహేశ్వర గోల్డ్ షాప్ నందు వినాయక చవితి సందర్భంగా వినాయకుని పూజ విధానం యొక్క వినాయక వ్రతకల్పం పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు, ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు, దాచేపల్లి ముత్యాలు, వంగవీటి రాజశేఖర్,పసుమర్తి శ్రీనివాసరావు పబ్బతి ఉల్లేశ్వరరావు, వందనపు శ్రీనివాసరావు, పబ్బతి రమేష్, వేముల నవీన్ కుమార్, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, పబ్బతి వుల్లేశ్వరరావు, ఇరుకుళ్ళ సురేష్, దొడ్డ వెంకటనారాయణ, దాచేపల్లి రాము, చెదే రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వినాయకచవితిలో డీజే సౌండ్స్ కు అనుమతి లేదు: ఎస్సై సురేష్



ఎర్రుపాలెం సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: ఎరుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామం వినాయక చవితి లో డి జే సౌండ్స్ కు అనుమతులు లేవని ఎరుపాలెం ఎస్సై సురేష్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూహిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రంగా జరుపుకునే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎర్రుపాలెం మండల ప్రాంత ప్రజలు వినాయక మండప నిర్వాహకులు భక్తులు ఎవరు కూడా ఈ సంవత్సరం ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా డీజే సౌండ్స్ పెట్టేందుకు అనుమతి లేదని ఎర్రుపాలెం ఎస్ఐ ఎం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహ ప్రతిష్ట నిమజ్జనంలో పోలీసుల నియమ నిబంధన ఉల్లంఘించి డీజే సౌండ్స్ పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా డిజె సౌండ్స్ ద్వారా ఎవరిని ఆటంకపరచవద్దు. వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకొని పోలీస్ అధికారులకు సహకరించాలి అని ఆయన తెలిపారు.

## ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత కల్పించాలి

**రాజకీయ పార్టీలు వర్గీకరణ పై మౌనం విడాలి ఎం ఎస్ పి మండల అధ్యక్షులు దస్తగిరి**




మధిర రూరల్ సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఆరవ రోజు ఎంఆర్పిఎస్ రిలే నిరాహార దీక్షను ప్రారంభించిన ఎం ఎస్ పి మధిర మండల అధ్యక్షులు దస్తగిరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపార్లమెంట్ సమావేశంలోని ఎస్సీల వర్గీకరణ బిల్లు ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఉద్యమం ప్రారంభించిన సంపూర్ణమతించి కూడా ఎందుకు వర్గీకరణ పై నిర్లక్ష్యం పార్టీలు వహిస్తున్నాయో చెప్పాలని రాజకీయ పార్టీలు మౌనం వీడాలని చిత్తశుద్ధి ఉంటే చిట్ట చివర పార్లమెంట్ సమాజంలో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నియోజవర్గ ఇన్చార్జ్ కోట హనుమంతరావు మాదిగ మండల కోఆర్డినేటర్ రాయవరపు దేవదాసు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ ఎంఎస్ఎఫ్ మధిర మండల అధ్యక్షులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ ఎమ్మెస్పీ నాయకులు తడకమల్ల పుల్లయ్య మాదిగ, మంగయ్య మాదిగ, ఏనుక మాదిగ ప్రసాద్ పల్లె పోగు స్వామి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



మధిర సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో స్థాని వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు రావిరాల సత్య చాణిక్య, స్వర్గీయ దంపతులు కాలం రాములు- భద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కాలం వీరభద్రం, స్వర్గీయ దంపతులు వేముల రామ్మూర్తిఅన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ శనివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం వెంకటేశ్వర స్వామి దీవెనలు ఉడాలని వారు తెలిపారుఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, రావిరాల శశి కుమార్ తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## ఆకలి తీర్చేందుకే హంగర్ రిలీఫ్ కార్యక్రమం..

**లయన్స్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు..**




వైరా, సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: ఆకలితో ఉన్న వారికి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ వారు ప్రపంచవ్యాప్తంగా హంగర్ రిలీఫ్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తూ తద్వారా మీల్స్ అండ్ వీల్స్ ప్రోగ్రాం కొనసాగిస్తూ పలువురు నిరుపేదలకు కడుపునిండా భోజనం పెడుతున్నారని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్ నందు నివాసముంటున్న దూపకుంట్ల కుమారి, వెచ్చ రాజ్యలక్ష్మి లకు ఎటువంటి ఆదరణ లేకపోవడంతో కేవలం ప్రభుత్వ పెన్షన్ మీదే జీవిస్తుండటం వారి యొక్క పరిస్థితులు తెలుసుకొని లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో తాటిపూడి కి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్వరి సహకారంతో రోజువారి భోజనం చేసేటందుకు ఉపయోగపడే రైసును అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు మిల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, చెరుకూరి శ్రీనివాసరావు, పూర్ణ కంటి దాసు, మెర్రిశెట్టి జనార్ధన్, ఎండ్రపూడి శంకర్ వేముల కిషోర్ పాల్గొన్నారు.

## గత కాంగ్రెస్ ప్రభుత్వలో ఇందిరమ్మ ఇండ్ల స్థలాల సర్టిఫికెట్ పంపిణీ చేసిన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: మంచాల మండలం గత ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టం కాంగ్రెస్ పార్టీ హయాంలో పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు పంపిణీ చేసిన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మంచాల మండలం తహసీల్దార్. వి. వి. ప్రసాద్ రావు కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టం స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో2007 సంవత్సరంలో అరుట్ల గ్రామంలో మండలంలోని పలు గ్రామాల్లో అర్హులైన నిరుపేదల కోసం ఒక్క ఒక్కరికి అరవై చదరపు గజాలు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు పంపిణీ చేసి పదహారు సంవత్సరాలు అవుతున్న లబ్ది దారులకు సర్టిఫికెట్ పంపిణీ చేశారు కానీ ఇప్పట్టి వరకు కబ్జా చూపించా లేదు గత ప్రభుత్వలో మంత్రిగా పని చేసిన సబిత ఇంద్రారెడ్డి గారి చేతుల మీదుగానే పేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల సర్టిఫికెట్ పంపిణీ చేశారు. మీడియాలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ డబల్ బెడ్ రూం ఇండ్లు రాని పేదలకు ఇండ్ల స్థలలు ఇస్తాం అని అన్నారు ఈ సందర్భంగా విద్య శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి గారికి గుర్తు చేస్తున్నాం మంత్రి గారు గత ప్రభుత్వం వైయస్ రాజశేఖర రెడ్డి పాలనలో స్వయంగా మిరే మంచాల మండలం కేంద్రంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు పంపిణీ చేసారు స్థలలు చూపించటం మరిచారు ముందు వారికి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి పంపిణీ చేయాలి ఇప్పట్టికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గతంలో ఇండ్ల స్థలాల సర్టిఫికెట్ ఉన్న అర్హులైన వారందరికీ ఇంటి స్థలం చూపించి ఇండ్లు నిర్మించి పేద ప్రజలను ఆదుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం

ఈ కార్యక్రమంలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీమంచాల మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ల కృష్ణాను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర రూరల్ సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో నియోజవర్గ మున్నూరు కాపు అధ్యక్షుడు నుకాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల కృష్ణా రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి చికిత్స తీసుకుంటున్నారుఆళకృష్ణను ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదం గురి అయిన విషయాలు యోగక్షేమాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, బోల్లెద్దు రాజేంద్ర, జింకల కోటేశ్వరరావు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ఎర్రిపాలెం సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం




జమలాపురం గ్రామంలో చిన్న తిరుపతి గా పిలవబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శనివారం నాడు గోవింద నామ స్వామి తో అధిక సంఖ్యలో శనివారం నాడు భక్తులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించి అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తెలంగాణ లో ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న జమలాపురం గ్రామంలో తెలంగాణ చిన్న తిరుపతి భావిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి భక్తుడు అనుకున్న కోరికలు ఇస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం మన ప్రాంతంలో స్వామివారి ఉండటం మన అదృష్టంగా భావిస్తూ ప్రతి ఒక్కరు ఈ దేవాలయమును స్వామిని దర్శించుకుని ఆ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రుడైన కాగలరు ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా శ్రీనిధి డిగ్రీ కళాశాల ఫ్రెషర్ డే వేడుకలు




మధిర సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు స్థానిక రెడ్డి గార్డెన్స్ నందు శ్రీనిధి డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ శ్రీ మిరియాల శ్యాం ప్రసాద్ అధ్యక్షతన ఘనముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ వరంగల్ కి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అంకశాల సాంబశివరావు, శ్రీనిధి కళాశాలల గౌరవ చైర్మన్ శ్రీ అనిల్ నెహ్రూ, గౌరవ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి విశిష్ట అతిథి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అనిల్ నెహ్రూ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ గమ్యం దిశగా అడుగులు వేయాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మీ తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు తెలిపారు అనంతరం.సాంస్కృతి కార్యక్రమాలు భాగంగా జబర్దస్త్ ప్రవీణ్ అండ్ పైమా టీం తమస్కిట్లతోవిద్యార్థినివిద్యార్ధులను సరదాగా ఆటపాటలతో నృత్యాలతో అలరించారుఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 16ఈరోజు ప్రతినిధి: అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభం కానున్న పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనంతరం కొల్లాపూర్ లోని సింగోటం చౌరస్తాలో నిర్వహించనున్న సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు, ప్రజలతో కలిసి బస్సులో బయల్దేరిన రంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.

## జగిత్యాల జిల్లా సహాయక బృందం వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం




భీమారం సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: భీమారం మండలం రాగోజిపెట్ గ్రామానికి చెందిన కొంపల్లి నీరజ (30 సం) గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ చనిపోయింది. భర్త రాజశేఖర్ (35 సం) , కొడుకు(5 సం), బిడ్డ(9 సం), వీరిది నిరుపేద కుటుంబం పూరి గుడిసెలో ఉంటూ, తన చేతిలో ఉన్న కొంచెం డబ్బు భార్య చికిత్సకి ఖర్చు అవడంతో తినడానికి నిత్యవసర సరుకులకు ఇబ్బంది అవుతుందని విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా సహాయక బృంద%శీ% వారి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం మరియు వెయ్యి రూపాయల నగదుతో పాటు 15 రకముల నిత్యవసర సరుకులను నెలకి సరిపడా సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు దొంతి మధు, పాలిక శేఖర్, శీలం సంతోష్, పంచతి అరవింద్, గజార్ల సాయి లు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ ముత్యంపల్లి పాఠశాలలో మా బడి వినాయకుడు మట్టి వినాయకుడు.. మాకెంతో ఇష్టం అంటూ పిల్లలు నినాదాలు




ఈరోజు ప్రతినిధి: మంచిర్యాల జిల్లా (ప్రతినిధి)సెప్టెంబర్16: జడ్.పి. హెచ్.ఎస్ ముత్యంపల్లి పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో పెద్దపెద్ద వినాయకుడి విగ్రహాలు తయారుచేసి రసాయనిక రంగులను అద్దీ జలాశయాలలో నిమజ్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యం ఏర్పడి జలచరాలు భూచరాలు నశించిపోతాయని ముత్యం పల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించారు. మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి చక్కగా ప్రజెంటేషన్ ఇచ్చిన విద్యార్థులకు పాఠశాలలో సైన్స్ టీచర్ గా పని చేస్తున్న సఖి ప్రెసిడెంట్ బండ శాంకరీ బహుమతులను అందజేశారు పెద్ద వినాయకుడు వద్దు, చిన్న వినాయకుడు ముద్దు... మా బడి వినాయకుడు మట్టి వినాయకుడు.. మాకెంతో ఇష్టం మాకెంతో ఇష్టం అంటూ పిల్లలు నినాదాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బండ శాంకరి, కృష్ణ గోపాల్, అర్చన ,మాధవి లత పాల్గొన్నారు

## విశ్వకర్మ భగవానుని బ్రహ్మోత్సవాలో రక్త దానం




ధర్మపురి,సెప్టెంబర్16ఈరోజు ప్రతినిధి: జగిత్యాల జిల్లా ధర్మపురి లో మద్విరాట్ విశ్వకర్మ భగవానుని బ్రహ్మోత్సవాల సందర్భంగా. ధర్మపురి పట్టణం లోని కర్నే అక్కపెల్లి కళ్యాణమండపం లో ధర్మపురి స్వర్ణకార సంఘం అధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో దాదాపు 50 మంది పాల్గొని వివిధ రక్త గ్రూపులకు సంబంధించిన రక్తాన్ని ఇచ్చారు. అత్యవసర సమయాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం దొరకక ఇబ్బంది కలుగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్థానిక స్వర్ణకార సంఘ ఆధ్వర్యంలో సమాజ సేవ రక్తం అవసరం యువకులను రక్తదానం చేయడం ఆవశ్యకతని ప్రోత్సహించి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు . ఈ కార్యక్రమానికి వచ్చిన రక్త దాతలకు కట్ట రామచంద్రం జ్ఞాపకార్థం వారి కుమారులు,మడప శ్రీనివాస్ లు రక్తదాతలు అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. గవర్నమెంట్ బ్లడ్ సెంటర్ జగిత్యాల వారు పాల్గొని రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం, హెచ్ఓ నిలారపు శ్రీనివాస్, సిబ్బంది ఎండి జమాధ్, బి.దివ్య , ప్రకాష్ , నరేష్, ముభిన్ అలీ,స్వర్ణకార సంఘ రాకేష్ లక్ష్మి నరహరి,సింహరాజు ప్రసాద్,వెంకటేశం, లవన్,రాజమౌళి,రాంప్రసాద్,సాయి కృష్ణ, భూషణం,భాస్కర్,రాజశేఖర్,నరేష్, శ్రవన్ ,హరికృష్ణ,భార్గవ్,సంఘ సభ్యులు పాల్గొన్నారు ..

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పురస్కారాలకి దిల్వార్పూర్ మండలం నుండి నాలుగు గ్రామాలు ఎంపిక



దిల్వార్పూర్ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కి సంబంధించి 2023 కి గాను స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పురస్కారాలకి దిల్వార్పూర్ మండలం నుండి నాలుగు గ్రామాలు ఎంపిక కావడం విశేషం. దిల్వార్పూర్ మండల ఎంపీడీవో మోహన్ గారు ఈ మండలం నుండి దిల్వార్పూర్ బన్సపల్లి గుండంపల్లి సిర్గాపూర్ గ్రామపంచాయతీలు ఉత్తమ పురస్కారాలకి ఎంపికైనట్లు పేర్కొన్నారు ఈ గ్రామపంచాయతీలు ఈరోజు సాయంత్రం మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు స్వీకరిస్తాయని తెలియజేశారు.

# సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలను గద్దె దించుతాం






నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 16ఈరోజు ప్రతినిధి: :శనివారం సమ్మె టెంట్ నుండి ర్యాలీగా వెళ్లి అల్లోల.ఇంద్రకరణ్ రెడ్డి మంత్రి గారి ఇంటి వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.మంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్తున్నాను హామీ ఇవ్వడం జరిగిందిలి అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె గత 5వ రోజుకు కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా mla ఇంటి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా CITU జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బొమ్మెనసురేష్సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం రెచ్చగొట్టే వైఖరిని మానుకోవాలని, వారి న్యాయ పరమైన పోరాటానికి CITU-Aituc సంఘం అండగా ఉంటుందని సురేష్ అన్నాడు. బొమ్మెనసురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీలు పని చేస్తున్నారని తెలిపారు. 48 సంవత్సరాలుగా ఐ.సి.డి.ఎ.స్ లో పేద ప్రజలకు సేవలందిస్తున్నారని, వారికి కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయి అని ఆశించిన కార్మికవర్గానికి నిరాశే ఎదురయిందన్నారు. పని ఒత్తిళ్లు, అధికారుల వేధింపులు, సమయానికి రావాల్సిన సరుకులు రాకపోవడం లాంటి అనేక ఇబ్బందులు వారికి పెరిగిపోతున్నాయన్నారు. తెలంగాణ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నాడు చంద్రబాబు హయంలో ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా వెళ్ళితే కార్మికులపై గుర్రాలతో తొక్కించి, లాఠీచార్జీ. వాటర్ ట్యాంకర్లతో కొట్టించిన ప్రభుత్వం నేడు ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. ఉద్యోగులు సమ్మెలో ఉంటే, ఇతర రంగాల ఉద్యోగులను తీసుకువచ్చి ఆ సెంటర్లను ఓపెన్ చేసేల ఒత్తిడి చేయడం సరికాదనీ అన్నారు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు: చెల్లించాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ప్రకటించి కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె ప్రారంభమై 5రోజులు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే జేఏసీ సంఘాలతో చర్చలు జరిపి సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.సమ్మెలో లేని సంఘాలను పిలిచి మంత్రి సత్యవతి రాథోడ్ మంగళవారం చర్చలు జరిపారన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల బ్రతుకులతో ఆడుకుంటుందని అవేదన వ్యక్తం చేశారు. మంత్రి జరిపిన చర్చల్లో రెగ్యులరైజేషన్, కనీస వేతనం, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు లాంటి ముఖ్యమైన డిమాండ్లు లేవన్నారు. మంత్రి అల్లోల ఇంద్రకన్ రెడ్డి గారు అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతోనే మాట్లాడి వారికి సమస్యలు అంగన్వాడీల రిటర్మెంట్ వయసు బతికున్నప్పుడు కావాల్సిన వాటిని విడిచి దహన సంస్కారాలకు టీచర్ కు రూ.20000, ఆయాలకు రూ.10,000 నిర్ణయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో *AITUC జిల్లా గౌరవ అధ్యక్షులు SN రెడ్డి, Aituc జిల్లా కార్యదర్శి శ్రీనివాసచారి, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజమణి, జిల్లా కార్యదర్శి లలిత, ఉపాధ్యక్షులు శైలేజా, శశికల,జిల్లా సహాయ కార్యదర్శిలు గంగమణి, విజయం, లావణ్య, రమ్య, చిత్ర, భాగ్య, దేవిక,వెంకటలక్ష్మి,భాగ్య లక్ష్మి, aituc అనుభంద యూనియన్ జిల్లా అధ్యక్షులు పద్మ, ప్రేమలలిత, తదితరులు పాల్గొన్నారు .

## ఈనెల 23 న గురుకుల అడ్మిషన్లకు స్పాట్ కౌన్సిలింగ్ రీజినల్ కో ఆర్డినేటర్ కొప్పుల స్వరూప



ఈరోజు ప్రతినిధి: మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 16: మంచిర్యాలలో 2023 - 24 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి ఖాళీలను మరియు బ్యాక్ లాగ్ లో ఉన్న అతికొద్ది ఖాళీలు ఆయిన 6, 7, 8 మరియు 9వ తరగతులలో మిగిలిపోయిన కొద్ది సంఖ్యలో గల ఖాళీలను భర్తీ చేయడానికి 23 సెప్టెంబర్ 2023 న ఉదయం 10.00 గంటలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం బాలికలకు లక్షెట్టిపెట్ లో (బాలురు మరియు బాలికలకు) స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నామని, రీజినల్ కోఆర్డినేటర్.కొప్పుల స్వరూపారాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే వారు ఈ క్రింది విషయాలను గమనించాలని ఆర్సిఓ తెలిపారు. కొద్ది సంఖ్యలోనున్న అన్ని ఖాళీలను నింపడానికి ఎస్సీ అభ్యర్థులకు మాత్రమే ప్రాధాన్యత కల్పించబడునని తెలిపారు.వి టి జి సెట్ - 2023 - 24 విద్య సంవత్సరం లో నాలుగు ఫేజ్ లలో, మరియు బి ఎల్ వి సెట్ - 2023 - 24 ఐదు ఫేజ్ లలో, ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు వివిధరకాల కారణాలవల్ల పాఠశాలలో జాయిన్ కాకుండా ఉన్నట్టయితే, అట్టి వారికే ముందుగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని. ఇందులో కూడా ఎస్సీ అభ్యర్థులకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే వారు వి టి జి సెట్ బి ఎల్ వి సెట్ 2023 విద్య సంవత్సరానికి సంబంధించిన హాల్ టికెట్ ను మరియు అడ్మిషన్ అలాట్ మెంట్ రిజల్ట్ షీట్ ను కౌన్సిలింగ్ కి వెంట తీసుకు రావాల్సి ఉంటుందన్నారు.స్పాట్ అడ్మిషన్లు కేటాయించే సమయంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన శారీరక వికలాంగులకు, ఆర్ఫాన్స్, మరియు సెమీ ఆర్ఫాన్స్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని. స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే సమయంలో వీరు కూడా తమ అర్హతను తెలిపే సర్టిఫికెట్లను తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు.స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులు పై అంశములన్నింటినీ జాగ్రత్తగా పరిగణించుకొని, అర్హత లు తెలియజేసే ఒరిజినల్ మరియు జిరాక్స్ పత్రాలతో రావాల్సి ఉంటుందని ఆదిలాబాద్ రీజినల్ కో ఆర్డినేటర్ కొప్పుల స్వరూప తెలిపారు

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకం



ఈరోజు ప్రతినిధి: మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 16: రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి (డిఐజీ) ఐపీఎస్., ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్ ఐపిఎస్., ఉత్తర్వుల ప్రకారం ఏసీపీ జైపూర్ మోహన్ పర్యవేక్షణ లో చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి బొప్పారం గ్రామంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. ఇట్టి తనిఖీలలో 25 వాహనాలను సిజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...... నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ ఏసిపి మోహన్ , చెన్నూర్ రూరల్ సీఐ విద్యా సాగర్, కోటపల్లి ఎస్ఐ సురేష్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు, భీమారం ఎస్ఐ రాజవర్దన్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 16 ఈరోజు ప్రతినిధి: రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నూనెల శ్రీనివాస్ ఆచార్య డిమాండ్.. శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ నిన్న జరిగిన సంఘటన మామడ మండలం దిమ్మదుర్తి గ్రామంలో భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది. ఈ దుశ్చర్యకు పాల్ప డిన దుండగులను పోలీసులు వెంటనే పట్టుకొని శిక్షించాలి. అంబేద్కర్ అంటే ఒక కులానికో ఒక వర్గానికో ఒక మతానికో చెందిన వాడు కాదు జాతి నాయకుడు. అందరివాడు సమాజంలో అసమానతలు తొలగి సమానత్వం కోరుకున్న మహనీయుడు. ఒకపక్క తన పిల్లలు చనిపోతున్న పిల్లలు భవిష్యత్ తరాలు బంగారం బాటగా ఉండాలని తన జీవితాన్ని సమాజ సేవలో అంకితం చేసిన మహనీయుడు. కొంతమంది అజ్ఞానం అవివేకం వ్యతిరేక ధోరణితో ఈ దుశ్చర్యలకు పాల్పడడం చాలా విడ్డూరం.. దీనిని రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇకముందు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా దోషులను శిక్షించాలి. రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నూనెల ఆచార్య.

## ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన టిజెఎస్ శ్రేణులు



నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 16ఈరోజు ప్రతినిధి: ముధోల్ నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన పేదలకు దళిత బందు, బిసి బందు, మైనారిటీ బందులు ఇవ్వాలి కానీ అనర్హులకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే దళిత, బిసి, మైనార్టీ బందులు ఇస్తున్నారని టిజె ముధోల్ నియోజకవర్గ ఇంచార్జీ సర్దార్ వినోద్ కుమార్ ఆరోపించారు నిరుపేద కుటుంబాలకు కోసం దళిత, బిసి, మైనార్టీ బందులు తెస్తున్నా అని ఆర్భాటంగా ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు అది స్థానిక ఎంఎల్ఏలకు బిఆర్ఎస్ నేతలకు వరంగా మారిందని విమర్శించారు దళిత, బిసి, మైనారిటీ లకు ఇచ్చిన అరకొర బందు పథకలలో కూడా బిఆర్ఎస్ నాయకులు పర్సంటేజిలులు తీసుకుంటున్నారని ఆరోపించారు అసలైన లబ్ధిదారులకు, పేదలకు పంపిణీ చేయకుండా బిఆర్ఎస్ సర్పంచి, ఎంపీటిసి జడ్పీటిసిలకు ప్రత్యేక యూనిట్ లు ఇస్తున్నారని ఆరోపించారు దీనిని బట్టి చూస్తే దళిత, బిసి, మైనార్టీ బందు అని కాకుండా బిఆర్ఎస్ కార్యకర్తల బందు అని పేరు పెట్టుకోవాలని సూచించారు దళిత బందు, బిసి, బందు, మైనారిటీ బందు డబ్బులలో వసూలు చేస్తున్నా ఎంఎల్ఏ స్పందించక పోవడం బాధాకరమన్నారు ఇప్పటికైనా స్థానిక ఎంఎల్ఏ అసమర్థత వల్లే వల్ల పార్టీ నాయకులు పర్సెంటేజ్ లు తీసుకున్న స్పందించడం లేదని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులకు అందరికీ దళిత, బిసి, మైనారిటీ బందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం సందర్భంగా టిజెఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ సర్దార్ వినోద్ కుమార్ పాటు టిజెఎస్నాయకులను అరెస్టు చేసి ముధోల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ కార్యక్రమంలో టిజెఎస్ రాష్ట్ర కార్యదర్శి తులసి రామ్,టిజెఎస్ నాయకులు మీనాజ్, శ్రీనివాస్ నాయక్, బాదర్, లతీఫ్, కరీం, కృష్ణ, మల్లేష్, ప్రసాద్ లత, రమ, శ్రీదేవి, జయ, లక్ష్మి బాయి, మంజుల, కల్య బాయి, భూమయ్య, గంగాధర్ గౌడ్, రమణ, శంకర్ పెంటయ్య, సతీష్ యాదవ్, వికాస్, నందు తదితరులు పాల్గొన్నారు..

## యూఎస్ లో అదరగొడుతున్న

# "మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి"



మన టాలీవుడ్ లేడీ సూపర్ స్టార్ హీరోయిన్ అనుష్క హీరోయిన్ గా చాలా కాలం గ్యాప్ తర్వాత చేసిన చిత్రమే "మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి". యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి హీరోగా దర్శకుడు మహేష్ బాబు తెరకెక్కించిన ఈ చిత్రం సూపర్ సక్సెస్ ని అయితే సాధించి బాక్సాఫీస్ దగ్గర కూడా అదరగొట్టింది. ఇక ఈ చిత్రం అయితే తెలుగు స్టేట్స్ సహా యూఎస్ లో కూడా సాలిడ్ వసూళ్లు రాబడుతుండగా ఈ చిత్రం యూఎస్ లో అయితే అదిరే రన్ ని కొనసాగిస్తుంది.మరి ఈ చిత్రం యూఎస్ లో 1.4 మిలియన్ డాలర్స్ మార్క్ ని అందుకుంది. ఇలా స్ట్రాంగ్ హోల్డ్ తో కొనసాగుతున్న ఈ చిత్రం 2 మిలియన్ డాలర్స్ ని కూడా అందుకుంటుంది అని డిస్ట్రిబ్యూటర్స్ చెప్తున్నారు. మొత్తానికి అయితే అనుష్క మంచి కం బ్యాక్ ని ఇవ్వగా హీరో నవీన్ మరో హిట్ ని తన ఖాతాలో వేసుకున్నాడు అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి రాధాన్ సంగీతం అందించగా యూవీ క్రియేషన్స్ వారు నిర్మాణం వహించారు.

# మహేష్ నే కన్నడిగులు ఎందుకు టార్గెట్ చేసినట్లు?




పెట్టుబడులు పెట్టాలని ప్రతీ రాష్ట్రం కోరుకుంటుంది. ఏటా ప్రభుత్వాలు దేశ-విదేశాల్లో ఉన్న కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకుంటాయి. మెట్రో సిటీలు..స్మార్ట్ సిటీలు వంటివి వృద్ధిలోకి వస్తున్నాయంటే కారణం పెట్టుబడులే. నేడు బెంగుళూరు మహానగరంగా.. సిలికాన్ సిటీగా మారిందంటే? కారణం దేశంలో అన్ని ప్రాంతాల వారు పెట్టుబడులు పెట్టడంతోనే సాధ్యమైంది. కేవలం కర్ణాటక రాష్ట్ర ప్రజలు.. ప్రభుత్వా లు తోనే వృద్ధి లోకి రాలేదు. మహానగరంలో ఎంతో మంది బిజినెస్ టైకూన్ల పెట్టుబడులతోనే అది సాధ్యమైంది. ఇప్పుడా విషయాన్ని కన్నడిగులు విస్మరించినట్లు తాజా సన్నివేశం చూస్తుంటే కనిపిస్తోంది. సూపర్ స్టార్ మహేష్ బిజినెస్ ని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది. మా రాజధానిలోకి వచ్చి మీరు పెట్టుబడి పెట్టడం ఏంటి? మేము ఉండగా? అన్న కొత్త నిబంధన తెస్తున్నట్లు కనిపిస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. ఏషియన్ భాగస్వామ్యంలో మహేష్ ఏడు తెరల మల్టీప్లెక్స్ ని నిర్మిస్తున్నారు. కేజీ రోడ్డులో ఉన్న కపాలి థియేటర్ స్థానంలో నిర్మాణం జరుగుతుంది. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఎలాగైనా వచ్చే ఏడాదికల్లా పూర్తి చేసి లాంచ్ చేయాలన్నది ప్లాన్. దీనిలో భాగంగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అయితే కన్నడిగులు దీనిపై విషయం చిమ్ముతున్నారు. మా ల్యాండ్ పై మీ పెట్టుబడులు ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తే ఇలాంటి వాళ్లు ఇంకా చాలా మంది బెంగుళూరులో వ్యాపారాలు చేస్తారని అసూయ పడుతున్నారు. వాస్తవానికి కపాలి థియేటర్ అమ్మకానికి పెట్టారు. దాన్ని విక్రయించి ఆ స్థానంలో మహష్ అండ్ కో నిర్మాణం చేపడుతుంది. దీంతో కన్నడిగులు తమ అక్కసును..అసూయని ఆ రకంగా వెళ్లగక్కుతున్నారు. బెంగుళూరు లో ఇప్పటికే చాలా మల్టీప్లెక్స్ లు..స్టార్ హోటల్స్ ఉన్నాయి. ఇవన్నీ ముంబై కేంద్రంగా నడుస్తోన్న కార్పోరేట్ గ్రూప్ సంస్థలు. మహేష్ మల్టీప్లెక్స్ కూడా అదే కోవకు చెందుతుంది. మరి కొత్తగా కన్నడిగులు స్థానికత అంశాన్ని తెరపైకి తీసుకురావడంలో రాజకీయ కోణం ఏదైనా ఉందా? అన్నది మరో సందేహం. ఇప్పటికే గచ్చిబౌలిలో మహేష్ ఏషియన్ సంస్థతో కలిసి ఏఎంబీ మాల్ నిర్మించిన సంగతి తెలిసిందే.

# 'టిల్లు స్క్వేర్' లో అందుకే లేను: నేహా శెట్టి



సాధారణంగా ఓ హిట్ సినిమాకు సీక్వెల్స్? వస్తున్నాయంటే.. అందులో కూడా దాదాపుగా మొదటి భాగంలో ఉన్న నటీనటులే కనపడుతుంటారు. అనుకోను కారణాల వల్ల కొన్ని సందర్భాల్లో మాత్రమే కొత్త వాళ్ళు కనిపిస్తుంటారు. బ్లాక్ బస్టర్ హిట్ 'డీజే టిల్లు' సీక్వెల్ 'టిల్లు స్క్వేర్'లో విషయంలో అదే జరిగింది. మొదటి భాగంలో తన యాక్టింగ్, గ్లామర్‌తో ఫుల్ క్రేజ్ సంపాదించున్న రాధిక పాత్ర పోషించిన హీరోయిన్ నేహాశెట్టి.. ఇప్పుడు సీక్వెల్‌లో నటించట్లేదు. దీంతో అమె ఎందుకు లేదన్న ప్రశ్న చాలా మందిలో చాలా కాలం నుంచి అలానే ఉ ఒడిపోయింది. అయితే తాజాగా అందుకు గల కారణాన్ని తెలిపింది నేహా. వివరాల్లోకి వెళితే.. కన్నడ బ్యూటీ నేహా శెట్టికి కెరీర్?లో క్రేజ్? రావడానికి చాలా కాలమే పట్టింది. తెలుగులో 2018లో మెహబూబ చిత్రంతో అరంగేట్రం ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. దాదాపు నాలుగేళ్ల తర్వాత 'డిజె టిల్లు' సూపర్ సక్సెస్‌ను అందుకుంది. ఈ చిత్రంలో రాధిక అనే నెగెటివ్ షేడ్స్ ఉన్న బోల్డ్ పాత్రలో కనిపించింది. ఈ ముద్దుగుమ్మ బాడీ లాంగ్వేజ్, హాట్ లుక్స్, డైలాగ్స్, స్క్రీన్ ప్రెజెన్స్ అన్నీ బాగా క్లిక్ అయ్యాయి. యూత్?లో ఆమెకు ఎనలేని క్రేజ్, గుర్తింపు వచ్చింది. రాధికగా కుర్రాళ్ల గుండెల్లో కొలువుదీరిపోయింది. దీంతో 'టిల్లు స్క్వేర్'లో కూడా ఆమెనె ఉ ంటుందని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు. ఆమె స్థానంలో అనుపమ పరమేశ్వరన్ ఉండటం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ ముద్దుగుమ్మ ఈ విషయంపై మాట్లాడింది. 'టిల్లు స్క్వేర్' కొత్త కథతో రాబోతుందని, అది కొనసాగింపు కథ కాదని పేర్కొంది. అందుకే తాను ఈ సీక్వెల్?లో లేదని పేర్కొంది. "ఈ రోజుకి కూడా, చాలా మంది నాకు పాజిటివ్?గా కాస్త బోల్డ్?గా మెసేజ్?లు చేస్తుంటారు. సిద్ధు జొన్నలగడ్డను కలవమని లేదా % టిల్లు సీక్వెల్‌లో నటించమని అడుగుతుంటారు." అని నేహా శెట్టి పేర్కొంది. 'టిల్లు స్క్వేర్'లో ఏమైనా గెస్ట్ రోల్ చేస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు కూడా ఆమె సమాధానం ఇచ్చింది.

ఈ విషయానికి సమాధానం తెలుసుకోవడానికి కొంతకాలం వేచి ఉండాలని చెప్పింది. కాగా, రీసెంట్?గా 'బెదురులంక 2012'తో విజయం అందుకుంది నేహా శెట్టి. మరో కొన్ని రోజుల్లో కిరణ్ అబ్బవరంతో కలిసి 'రూల్స్ రంజన్' చిత్రంతో థియేటర్లో సందడి చేయనుంది. అలాగే విశ్వక్ సేన్? 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రంలోనూ నటించింది. ఇది కూడా త్వరలోనే విడుదల కానుంది.

# నాని "హాయ్ నాన్న" నుంచి ఫస్ట్ చార్ట్ బస్టర్ సాంగ్.!

నాచురల్ స్టార్ నాని హీరోగా తన కెరీర్ లో సెన్సేషనల్ హిట్ చిత్రం "దసరా" తర్వాత తన కెరీర్ లో బెంచ్ మార్క్ చిత్రం "హాయ్ నాన్న" చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా నుంచి అయితే మేకర్స్ ఇప్పుడు మొట్ట మొదటి సాంగ్ ని రిలీజ్ చేశారు. సమయమా అనే ఈ లిరికల్ సాంగ్ ని అనురాగ్ కులకర్ణి ఆలపించగా ఇన్స్టంట్ గా క్లిక్ అయ్యే సాంగ్ లా అయితే ఇది అనిపించింది. అలాగే ఆల్రెడీ ఖుషి సినిమాతో అయితే చార్ట్ బస్టర్ ఆల్బమ్ ని అందించిన సంగీత దర్శకుడు హీషం అబ్దుల్ వహద్ ఈ చిత్రానికి కూడా అదిరే ఫస్ట్ సాంగ్ ని ఇచ్చాడు అని చెప్పొచ్చు. మరి ఫుల్ ఆల్బమ్ లో మిగతా సాంగ్స్ ఎలా ఉంటాయో చూడాలి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్ గా మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించగా యువ దర్శకుడు శౌర్యువ్ ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యతకు చేపట్టి డెబ్యూ ఇవ్వబోతున్నాడు. అలాగే వైరా ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ చిత్రం పాన్ ఇండియా వైడ్ రిలీజ్ కానుంది.




# కీడా కోలా.. డేట్ వచ్చేసింది




టాలీవుడ్లో ఈ తరం యూత్‌ను బాగా ఆకట్టుకున్న దర్శకుల్లో తరుణ్ భాస్కర్ ఒకడు. తన తొలి చిత్రం 'పెళ్ళిచూపులు' ఎంతటి సంచలనం రేపిందో తెలిసిందే. విజయ్ దేవరకొండ అనే సెన్సేషనల్ హీరో ఈ సినిమాతోనే వెలుగులోకి వచ్చాడు. టాలీవుడ్లో ఇదొక ట్రెండ్ సెట్టింగ్ మూవీగా నిలిచింది. తరుణ్ రెండో సినిమా 'ఈ నగరానికి ఏమైంది' కూడా యూత్‌కు మాంచి కిక్ ఇచ్చింది. కాకపోతే 'పెళ్ళిచూపులు' స్థాయిలో ఇది కమర్షియల్ సక్సెస్ కాలేదు. కానీ కాలక్రమంలో ఈ మూవీ కల్ట్ స్టేటస్ తెచ్చుకుంది. ఈ మధ్యే ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తే అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. యూత్‌లో తరుణ్‌కు మాంచి ఫాలోయింగ్ ఉన్నా.. అతను తరచుగా సినిమాలు చేయపోవడం తన అభిమానులకు నిరాశ కలిగించే విషయమే. 'పెళ్ళిచూపులు' రిలీజై ఏడేళ్లు దాటిపోగా.. ఇంకా తన మూడో సినిమా కూడా రిలీజ్ కాలేదు. 'ఈ నగరానికి ఏమైంది' తర్వాత చాలా గ్యాప్ తీసుకుని తరుణ్ తీసిన 'కీడా కోలా' కొన్ని నెలల కిందటే టీజర్‌తో ప్రేక్షకులను పలకరించింది. ఇది కూడా తరుణ్ మార్క్ యూత్‌ఫుల్, క్రేజీ ఎంటర్టైనర్ అని టీజర్ చూస్తే అర్థమైంది. టీజర్ వచ్చినప్పటి నుంచి రిలీజ్ కోసం ఎదురు చూస్తున్నారు తరుణ్ ఫ్యాన్స్. ఎట్టకేలకు ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. నవంబరు 3న 'కీడా కోలా'ను రిలీజ్ చేస్తున్నట్లు ఒక క్రేజీ పోస్టర్ ద్వారా వెల్లడించాడు తరుణ్. '301 వెడ్స్ 21' వెబ్ సిరీస్‌తో పాపులర్ అయిన చైతన్యరావు ఈ చిత్రంతో కథానాయకుడిగా పరిచయం అవుతున్నాడు. తరుణ్ భాస్కర్ సైతం ఓ కీలక పాత్ర పోషిస్తున్న ఈ సినిమాలో బ్రహ్మానందం కూడా ఒక ప్రత్యేక పాత్ర చేశాడు. దసరా సినిమాల సందడి ముగిశాక.. వచ్చే తొలి వీకెండ్‌ను 'కీడా కోలా' టార్గెట్ చేసింది. ట్రైలర్ కూడా తరుణ్ శైలిలో క్రేజీగా ఉంటే ఈ సినిమాకు మంచి ఓపెనింగ్స్ రావడం ఖాయం.



# హృదయాన్ని హత్తుకునేలా "మామా మశ్చీంద్ర" సాంగ్.!




యంగ్ అండ్ డెడికేటెడ్ హీరో నైట్రో స్టార్ సుధీర్ బాబు హీరోగా 'అమృతం' నటుడు ప్రముఖ రచయిత కూడా అయినటువంటి హర్ష వర్ధన్ దర్శకత్వంలో తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రమే "మామా మశ్చీంద్ర". మరి ఈ చిత్రంలో సుధీర్ బాబు ప్రయోగాత్మకంగా మూడు భిన్నమైన పాత్రలను చేయగా మేకర్స్ అయితే ఈ సినిమా నుంచి మొదటి సాంగ్ ని ఇప్పుడు విడుదల చేశారు.అయితే ఈ సాంగ్ మాత్రం చాలా బ్యూటిఫుల్ గా ఒక సోల్ లో అందరి హృదయాలని హత్తుకునేలా ఉందని చెప్పాలి. అమ్మ పై వచ్చే పాటలు అన్నీ బాగుంటాయి. అదే విధంగా ఈ పాట కూడా చాలా బాగుంది అని చెప్పాలి. శ్రీనివాసన్ గాత్రం ఈ పాటకి కానీ సాహిత్యానికి కానీ పర్ఫెక్ట్ గా సెట్ కాగా సాంగ్ చూపించిన ప్లెజెంట్ విజువల్స్ కూడా బావున్నాయి. అలాగే చైతన్ భరద్వాజ్ నుంచి మరో బ్యూటిఫుల్ నెంబర్ వచ్చింది అని చెప్పొచ్చు. మరి ఈ చిత్రంలో మిర్నాలిని రవి ఈషా రెబ్బ లు నటించగా ఈ అక్టోబర్ 6న సినిమా రిలీజ్ కాబోతుంది.

Edited, Printed Published & Owned by ASVI Media Pvt, Printed at ASVI Media Pvt Ltd, Road no 10 Banajarahills Hyderabad-500080. TS.
And Published at Road no 10 Bnajarahills Hyd-80. ASVI Media RNI TELTEL/2021/55761.